జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 26 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక :17 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథిఅష్టమి - 11:51:24 వరకు నక్షత్రంఆరుద్ర - 16:19:48 వరకు కరణంబవ - 11:51:24 వరకు, బాలవ - 22:57:50 వరకు పక్షంశుక్ల యోగంశోభన - 24:30:57 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మోడిఫైడ్ ఉడాన్

**ప్రాంతీయ అనుసంధాన పథకం**

**రూ.28,840 కోట్ల వ్యయంతో అమలు**

**కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు**

**న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో బుధవారం

మిగతా1 2లో..

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

**నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల**

**పదేళ్లుగా పార్టీల అవమానాలు భరించా..**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు**

**ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి**

**జగిత్యాల,మార్చి25(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

మిగతా 2లో..

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు



- **కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి**
- **అమెరికా నౌకపై ఇరాన్ దాడి**
- **అబ్రహం లింకన్ నౌకపై దాడులు**
- **ఇరాన్ క్రూయిజ్ క్షిపణుల ప్రయోగం**
- **ట్రంప్ మరో కీలక నిర్ణయం**
- **ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మొహరింపు**
- **అందుబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు**

**టెహ్రాన్,మార్చి25(ప్రజాజ్యోతి):** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర

మిగతా 2లో..

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

**సైనికంగా అంతమొందించాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన**

**యుద్ధం ముగింపు కోసం యత్నాలు**

**ఇరాన్ ముందు ట్రంప్ 15 డిమాండ్‌లు**

**450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం**

**వాషింగ్టన్,మార్చి25(ప్రజాజ్యోతి):** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్

మిగతా 2లో..

## స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

**మరిన్ని నౌకలు భారత్‌కు చేరుకునే అవకాశం**

**పశ్చిమాసియా పరిస్థితులపై అఖిలపక్షంలో ప్రభుత్వం వివరణ**

**సమస్య ఎదుర్కొనేందుకు ఉమ్మడిగా సాగాలని నిర్ణయం**



**న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి):** భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్లమెంటు భవనంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఒక గంటా 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత

మిగతా 12లో..



# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత

బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు

**హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి):** అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది.

మిగతా 12లో..

## రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

**అపోహలు, వదంతులు నమ్మవద్దు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ**

**హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,

మిగతా 12లో..

## దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు**

**దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా**

**బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం**

**పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ప్రాధాన్యం**

**ఆందోళనల నేపథ్యంలో కేంద్రం మరోమారు ప్రకటన**

**రష్యా నుంచి భారీగా క్రూడాయిల్ కొనుగోళ్లు**

**60 మిలియన్ బ్యారెళ్లు సేకరించినట్లు ప్రచారం**

**న్యూఢిల్లీ,మార్చి 25(ప్రజాజ్యోతి):** పైపులతో నేచురల్ గ్యాస్ కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటీఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు

మిగతా 12లో..



# బోరిగాంలో పశువులకు గాలికుంటు టీకాలు



**నేరడిగొండ, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల పరిధిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎండీ) నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో దశలవారీగా టీకాలు వేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం బొరిగాం గ్రామంలోని పాడి పశువులు, ఎద్దులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ హాజరై టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల సమయంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని కోరారు. పశువైద్య సిబ్బంది మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో నోటి వెంట చొంగ కారడం, కాళ్ల గిట్టల మధ్య పుండ్లు పడటం, ఆహారం తీసుకోకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. టీకాలు వేయడం ద్వారా పశువుల్లో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రాంగణం నుండి ప్రమాదకరమైన విద్యుత్ స్థంభం, ఓవర్ హెడ్ లైన్ తొలగించాలి

**- తహసిల్దార్‌కు స్థానికుల వినతి**



**సిరికొండ, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** పాఠశాలలో విద్యుత్ షాక్ తగిలి, పారిశుధ్య కార్మికుడు గాయపడిన ఘటన నేపథ్యం లో, సిరికొండ మండల రెవె న్యూ అధికారికి, పాఠశాల ప్రాంగణం నుండి ప్రమాద కరమైన విద్యుత్ స్తంభాన్ని, ఓవర్ హెడ్ లైన్లను తక్షణమే తొలగించాలని కోరుతూ స్థా నికులు వినతిపత్రం సమర్పిం చారు. ఇది పిల్లల భద్రతకు సంబంధించిన విషయం కాబ ట్టి, పాఠశాల ప్రాంగణం నుండి విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొ లగించి, ఓవర్‌హెడ్ విద్యుత్ తీగలను వేరే మార్గంలోకి మ ళ్లించాలని అభ్యర్థించారు. సిరికొండ మండల రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పం దించి, పాఠశాల ప్రాంగణం నుండి విద్యుత్ స్తంభాన్ని, ఓవర్‌హెడ్ విద్యుత్ తీగను తొలగించాలని విద్యుత్ విభా గానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారి లో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సయ్యద్ సోహైల్ అలీ, ఉపాధ్యాయుడు సజ్జాద్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ మైనా రిటీ అధ్యక్షుడు మహమ్మద్ రంజాన్, విద్యార్థుల తల్లి దం డ్రులు, షాహిద్, మహమ్మద్ ముజాహిద్, ఫిరోజ్, సాదిక్, అజహర్, హరూన్ పాల్గొన్నారు.

# సీమంతం" షార్ట్ ఫిలిం విడుదల చేసిన మంచిర్యాల కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య



**మంచిర్యాల, 25 మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో "సీమంతం" షార్ట్ ఫిలింను కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ చిత్రం ముఖ్యంగా మహిళలను ఆకట్టుకునే విధంగా కథనం, దర్శకత్వం రూపొందించబడిందని అన్నారు. ఇందులోని ఒక పాట ఎంతో ఆకర్షణీయంగా చిత్రీకరించబడింద న్నారు. కుటుంబ సమేతంగా చూసేలా, మహిళల భావోద్వేగాలకు అనుగుణంగా ఈ సినిమా ఉందని తెలిపారు. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరించి, సంబంధిత చానల్‌ను సబ్స్క్రైబ్ చేసి ప్రోత్సహించాలని కోరారు. ఈ చిత్ర నిర్మాత, హీరో అమేజింగ్ స్టార్ అశోక్ వేముల మాట్లాడుతూ, ఈ విడుదల కార్యక్రమానికి హాజరైన బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సినిమా విడుదలకు డిప్యూటీ మేయర్ అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. చిన్న సినిమాలను ప్రజలు ఆదరించి, చిన్న నిర్మాతలు మరియు కొత్త హీరోలను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్ముల శ్రీనివాస్, గజ్జెలి వెంకటయ్య, రాజన్నచారి, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, చెలిమెల అంజయ్య, నిర్మాతల మండలి అధ్యక్షుడు కొమ్ము కుమార్, అశోక్ వేముల తదితరులు పాల్గొన్నారు.

# వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణ నేడు

**మంచిర్యాల, 25, మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణ నేడు (26వ తేదీ గురువారం) జరగనుంది. ఇది 19వ గిరి ప్రదక్షిణగా నిర్వహించబడుతున్న సందర్భంగా హిందువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. పాండవులు ప్రతిష్ఠించినట్లుగా పురాణ ప్రాశస్త్యం కలిగిన వేలాల గట్టు మల్లన్న స్వామి దేవాలయం భక్తులకు ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. ఈ గిరి ప్రదక్షిణ ద్వారా హిందువుల్లో జాగృతి కల్పించడం, మన ప్రాచీన దేవాలయాలు, గుట్టలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా ఎస్పీ నితికా పంత్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఒకేసారి పెట్రోల్ బంకులకు వెళ్లి ఫుల్ ట్యాంక్ నింపుకోవడం అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని అన్ని బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల కోసం పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు.

# ఇంధన కొరతకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫ రాలో ఎలాంటి అంతరా యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదే శించారు. బుధ వారం సంబం ధిత శాఖల అధికారులు, పె ట్రోల్ బంక్ డీలర్లతో నిర్వహిం చిన జూమ్ వీడియో కాన్ఫరె న్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇంధన కొరత తలె త్తకుండా నిల్వలను నిరంత రం పర్యవేక్షిస్తూ, సరఫరా నిలిచిపోకుండా చర్యలు తీసుకో వాలని సూచించారు. వినియోగదారులు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకునే పరిస్థితి రాకుండా అవగాహన కల్పించడంతో పాటు, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠి న చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. చమురు సంస్థల ప్రతినిధులతో సమ న్వయం కొనసాగిస్తూ జిల్లాకు అవసరమైన ఇంధన కోటాను సకాలంలో తెప్పించుకోవాలని డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎక్కడా 'స్టాక్ లేదు' అనే బోర్డులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవస ర సేవల వాహనాలకు ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వా లని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న అస త్య ప్రచారాలను ప్రజలు న మ్మవద్దని, ఎలాంటి సమస్య లు లేదా సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 1939ను సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా పౌ ర సరఫరాల శాఖ అధికారి నందిని, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు, పెట్రోల్ బంక్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్

- రాజీ మార్గమే రాజ మార్గం
- లోక్ అదాలత్ లతో కక్షిదారులకు సత్వర న్యాయం
- అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వెల్లడి




**ఖానాపూర్ మార్చ్ 25(ప్రజా జ్యోతి) :** గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న కేసులు అయితేనేమి ఆవేశంలో కోపతాపాలతో వేసుకున్న కేసులు సత్వర పరిష్కారం లభించేందుకు జాతీయ లోక్ పదాలకు ఉపయోగపడుతు న్నాయని ఈనెల నిర్మల్ జిల్లాలో మార్చ్ 28న జరిగే లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగపరుచుకొని కేసుల నుండి విముక్తి కావాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల పిలుపునిచ్చారు. ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలనిఅన్నారు ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించ బడతాయన్నారు. ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చ న్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం అని ఎస్పీ జానకి షర్మిల సూచించారు. ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని దీన్నే రాజీమార్గం రాజా మార్గం అంటారని తెలిపారు. జిల్లాలో గల పోలీస్ స్టేషన్లో ఆయా సంబంధిత పోలీస్ అధికారులతో తోటి కక్షిదారులతో సమన్వయం అయ్యి.పరిష్కార దిశలో ప్రజలు రాజీమార్గాన్ని సులభతరం చేసుకొని కేసులను ఎత్తివేయించుకోవాలని ఎస్పీ జానకి షర్మిల కోరుతున్నారు.

## నేడు మంచిర్యాలలో సింగరేణి

# విశ్రాంత ఉద్యోగుల అత్యవసర సమావేశం



**మంచిర్యాల, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. గురువారం (26వ తేదీ) ఉదయం 10 గంటలకు 51వ డివిజన్ లక్ష్మీనగర్, రోడ్ నెం.4లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరగనుందన్నారు. ఈ సమావేశానికి బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్, నస్పూర్, గోలేటి ప్రాంతాలకు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, బొగ్గు గని కార్మికుల పెన్షన్ సవరణ కోసం మార్చి 30న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు సంఘం మద్దతు ప్రకటించినప్పటికీ, వయోభారం, ఆరోగ్య సమస్యలు తదితర కారణాలతో హాజరుకాలేని పెన్షనర్లు తమ ప్రాంతాల్లోనే సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మార్చి 30న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తమ నివాస ప్రాంతాల్లో కుటుంబ సభ్యులతో లేదా పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి ప్రదేశాల్లో నినాదాలు, ప్రసంగాలు నిర్వహించి, వాటి ఫోటోలు, వీడియోలను అసోసియేషన్‌కు పంపించాలని సూచించారన్నారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని మంచిర్యాల, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్, మందమర్రి, నస్పూర్, పాత మంచిర్యాల ప్రాంతాల్లో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగులు ఇందులో పాల్గొనాలని కోరారు. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు సంఘీభావం తెలపడం, తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కావున అన్ని ప్రాంతాల విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా హాజరుకావాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అత్యవసర సమావేశంలో గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, కార్యదర్శి కొక్కిస రాజగౌడ్, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "సింగరేణి విశ్రాంత ఉద్యోగులారా ఏకం కండి", "కరువు భత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల కోసం పోరాడుదాం", "జై తెలంగాణ -- జై జై సింగరేణి" అంటూ నినాదాలు చేశారు.

# సింగరేణి మాజీ ఉద్యోగి మరణిస్తే వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలి

- కొత్త పీపీఓల ప్రకారం బ్యాంకులు వెంటనే వితంతు పెన్షన్ చెల్లించాలి
- ధన్‌బాద్ ఆదేశాలు ఉన్నా అమలు లేక వితంతువుల అరిఘోస




**మంచిర్యాల, 25, మార్చి (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా బొగ్గు గనుల పెన్షనర్ల మరణానంతరం వారి జీవిత భాగ స్వాములకు వితంతు పెన్షన్ మంజూరులో జరుగుతున్న జాప్యం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. సింగరేణి పరి ధిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో వితంతు వులు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియమాల ప్రకారం రిటైర్డ్ ఉద్యోగి మరణించిన వెంటనే అతని భార్యకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపులో ఎలాంటి ఆలస్యం లేకుండా పెన్షన్ ఖాతాను 'ఫార్మర్-సర్వైవర్ మోడ్'లోకి మార్చాలి. ఇందుకోసం భార్య, భర్తల ఆధార్, పాన్ కార్డులు, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (పిపిఓ) కాపీలు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపీఎఫ్) సంస్థకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో భాగంగా రివైజ్డ్ పీపీఓలో భార్యకు లభించే పెన్షన్ (సాధారణంగా 60 శాతం) స్పష్టంగా పేర్కొనబడుతుంది. అకస్మాత్తుగా రిటైర్డ్ ఉద్యోగి మరణించిన సందర్భంలో, రివైజ్డ్ పీపీఓ పొందిన అనంతరం సంబంధిత వితంతువు తన నివాస ప్రాంతంలోని ఎస్‌బీఐ శాఖ మేనేజర్‌కు డెత్ సర్టిఫికెట్, ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్ కాపీలతో పాటు పీపీఓ కాపీలు సమర్పించాలి. బ్యాంకు అధికారులు ఆ పత్రాలను ధన్‌బాద్‌లోని నోడల్ బ్యాంక్‌కు పంపించి, ఒక నెలలోపే ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయాల్సి ఉంటుంది. అయితే వాస్తవ పరిస్థితుల్లో ఈ విధానం అమలు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి ఉదాహరణగా సింగరేణి శ్రీరాంపూర్ వర్క్‌షాప్‌లో పనిచేసి రిటైర్డ్ అయిన కె. మురళీకృష్ణంరాజు (సీఎంపీఎఫ్ నం: హెచ్/7/156/22) 2025 నవంబర్ 18న మరణించారు. అనంతరం ఆయన భార్య కె. లక్ష్మీ డిసెంబర్ 4న హైదరాబాద్ మేడిపల్లి ఎస్‌బీఐ శాఖలో అవసరమైన పత్రాలు సమర్పించినప్పటికీ, మూడు నెలలు గడిచినా ఫ్యామిలీ పెన్షన్ మంజూరు కాలేదు. ఈ విషయాన్ని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన బొగ్గు మంత్రిత్వ శాఖ, సింగరేణి సీఎండీ, సీఎంపీఎఫ్ కమిషనర్ ధన్‌బాద్, గ్రీవెన్స్ సెల్ మరియు నోడల్ బ్యాంక్ అధికారులకు ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఎన్నో కేసులు వెలుగులోకి రాకపోవడంతో వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, అధ్యక్షుడు దండంరాజు రామచందర్ రావు, విశ్రాంతి కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా గౌరవాధ్యక్షుడు రాళ్లబండి రాజన్న తెలిపారు. వెంటనే అన్ని పెండింగ్ కేసులను పరిష్కరించి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తే పోలీసు నిర్బంధమా..?

**- రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి - ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్**



**మంచిర్యాల, 25, మార్చి (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహించిన "ఛలో అసెంబ్లీ" కార్యక్రమం సందర్భంగా విద్యార్థులపై పోలీసులు దాడులు చేయడం, ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్యలని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను అర్ధరాత్రి సమయంలో ఇండ్లు, హాస్టళ్లు, యూనివర్శిటీలలోకి పోలీసులు ప్రవేశించి నిందితుల మాదిరిగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. హెచ్‌సీయూ సహా పలు విద్యాసంస్థలలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు అక్రమ అరెస్టులు జరపడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగానికి కనీసం 20 శాతం బడ్జెట్ కేటాయించాలని, విద్యాశాఖకు మంత్రి నియామకం చేయాలని, యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. అలాగే గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు ఎక్కువగా అద్దె భవనాల్లో నడుస్తున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. పేద విద్యార్థులకు సంబంధించిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు సుమారు 218 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే వేలాది స్కాలర్‌షిప్‌లు ఇంకా విడుదల కాలేదని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించమని అడిగితే ప్రభుత్వం ముందస్తు అరెస్టుల పేరుతో పోలీసు రాజ్యం నడుపుతోందని ఆరోపించారు.

అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులు దాడి చేసి తీవ్ర గాయాలకు గురిచేసినట్లు తెలిపారు. మహిళా విద్యార్థులపై కూడా విచక్షణ లేకుండా ప్రవర్తించడాన్ని ఖండించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# సీఎం కప్ బంగారు పతక విజేతలకు సన్మానం

**ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌ లి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో బంగారు పథకాలు సాధించిన గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులను ఉట్నూర్ కార్యా లయంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ సన్మానించారు,ఖో ఖో లో విజే తలుగా నిలిచిన ఎం నిఖిల్ కుమార్, కే సురేందర్, ఎస్‌శంకర్, ఏ మాధవ రావు, పి.హనుమంత రావు, పి.రంజిత్ ఎస్. జైతుల తో పాటు అథ్లెటిక్స్‌లో రెండు పథకాలు గెలు పొందిన హెచ్ కె నగేష్ లను మెడల్స్ తో సత్కరించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో గెలుపొందిన వీధితోపా టు కోచ్‌లను ఎన్ శివకృష్ణ కుమారులను సైతం అభినం దించారు. భవిష్యత్తులో మరింత రాణించాలని, అందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిడి జాదవ్ అంబాజీ, డీఈఓ జి చందన్, ఏ పీఓపివిటి జి ఆత్రం భాస్క ర్, ఏసిఎంఓలు ఏ జగన్, పి ఉద్ధవ్, లక్ష్మయ్య, జిల్లా గిరిజ న క్రీడల అధికారి పార్థసారథి జిసిడిఓ ఛాయా, జై హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో టీకాలు వేయించాలి

**సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు**



**సిరికొండ, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** పశువులకు సకాలంలో టీకా లు వేయించి రోగాల భారి నుండి వాటికి విముక్తి కలిగిం చాలని రాయి గూడ సర్పంచ్ పెందూర్ లక్ష్మణరావు అన్నా రు.సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామ పంచాయతీలో పశుసంవర్ధక శాఖ ఆ ధ్వర్యంలో నిర్వహించిన పశు వులకు టి కాల కార్యక్రమాన్ని సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రా వు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువుల ఆరో గ్యానికి ప్రభుత్వం అందిస్తున్న టీ కాలను, మందులను రైతు లువినియోగించు కోవాలన్నారు. తప్పకుండా సీజన్ వారి గా టీకాలు వేయించాలన్నా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, ఉప సర్పంచ్ జుగ్నక్ లక్ష్మణ్, దేవరి పంద్రం శ్రీకాం త్, మహేష్, విజయ్ తదితరు లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో తాసిల్దార్‌కు వినతి పత్రం



**ఖానాపూర్ మార్చి 25 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వము రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర సంఘం పిలుపు మేరకు, బుధవారం ఖానాపూర్ తహసీల్దార్‌కు మెమోరాండం సమ ర్పించారు. స్థానిక పెన్షనర్ల సంఘ భవనం నుంచి నల్లబ్యా డ్జీలు ధరించి, నిరసన తెలిపి అసోసియేటెడ్ అధ్యక్షుడు కారింగుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన రిటైర్డ్ ఉద్యోగుల సంఘ పరిస్థితులను తాసిల్దార్ సుజాతకు వివరించారు కేంద్ర ప్రభుత్వం తీసుకరానున్న బిల్లు భవిష్యత్తులో పెన్షనర్ల హక్కులను హరించి వేస్తుందని అధ్యక్ష కార్యదర్శులు కార్యాల వెంకటేశ్వర్లు శెట్టి సుధాకర్ రావులు అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారి సామ లక్ష్మి నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి సి. హెచ్. కిషన్ రావు, జిల్లా కౌన్సిలర్లు బి.కాంతారావు,ఆర్. రమేశ్,బి.నర్సింగ్ రావు తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖానాపూర్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కష్టాలు

## తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో జనం



**నేరడిగొండ, మార్చి 25 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. బుధవారం ఉదయం నుంచే గ్యాస్ సిలిండర్ల కోసం మండలం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి చూస్తున్నారు. తెల్లవారుజాము నుంచే నిరీక్షణ: గ్యాస్ సిలిండర్లు ఎక్కడ అయిపోతాయో అన్న ఆందోళనతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉదయం 7 గంటల నుంచే ఏజెన్సీ వద్దకు చేరుకున్నారు. గంటల తరబడి క్యూలో: పనులు మానుకుని గంటల తరబడి లైన్లలో నిలబడటంతో వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే గుర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# పెండింగ్ కేసులకు పరిష్కారం-28న జాతీయ లోక్ అదాలత్:జిల్లా న్యాయమూర్తి

గద్వాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.రవికుమార్ అన్నారు.బుధవారం గద్వాల న్యాయ స్థానంలోని తన ఛాంబర్‌లో అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లక్ష్మి తో కలిసి జాతీయ లోక్ అదాలత్‌పై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని పేర్కొన్నారు.గద్వాల న్యాయస్థాన ప్రాంగణంలో ఈ నెల 28న శనివారం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తెలిపారు.గత సంవత్సరం 2025లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నాలుగు లోక్ అదాలత్‌ల ద్వారా మొత్తం 32,854 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని తెలిపారు.నగదు సంబంధిత కేసుల్లో రూ.5 కోట్లకు పైగా పరిష్కారం కుదిరినట్లు వివరించారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌కు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి పి.సామ్ కోశి హాజరుకానున్నట్లు తెలిపారు.రాజీ పద్ధతిలో పరిష్కరించగల కంపౌండబుల్ క్రిమినల్ కేసులు,అన్ని రకాల సివిల్ కేసులు, కుటుంబ,వైవాహిక వివాదాలు,బ్యాంకు రికవరీ,చెక్ బౌన్స్,రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు తదితరాలను ఇరుపక్షాల సమ్మతితో లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని చెప్పారు.రాజీ కుదిరినట్లయితే కోర్టు ఫీజులు తిరిగి చెల్లించబడతాయని తెలిపారు.వివిధ కారణాల వల్ల హాజరుకాలేని కక్షిదారులు ఆన్‌లైన్ ద్వారా కూడా పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దేశవ్యాప్తంగా పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించేందుకు లోక్ అదాలత్‌లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని



చెప్పారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేసుకోవద్దని సూచించారు.జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో మత్తుపదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు సంబంధింది శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ పై నిర్వహించే నార్కోటిక్స్ మీటింగ్ లో





కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.విద్యా సంస్థలు,గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల నివారణపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్,అంగన్వాడి కేంద్రాల్లో,మహిళా సంఘాల సమావేశాల్లో కూడా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగేలా వివరించాలన్నారు.జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10 వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించాలన్నారు.అటవీ శాఖ అధికారులు కూడా ఎవరైనా,ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతుంటే నిఘా ఉంచి నిర్మూలించాలన్నారు.ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీఈవో విజయలక్ష్మి ,డిడబ్ల్యుఓ సునంద,ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,ఎక్సైజ్ అధికారి సైదిరెడ్డి,డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్,అటవీ, రెవెన్యూ,వైద్య,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "నీడపై కుడా రాజకీయాలేనా.? 5 రూపాయల భోజనంపై 'టెంట్' తగాదా.!"

- కొత్త టెంట్‌కి 13 వేలు ఇచ్చి న రాజేందర్ రెడ్డి - అడ్డుకున్న మున్సిపాలిటీ సిబ్బంది..?
- మున్సిపాలిటీ అడ్డంకులపై ప్రజల ఆగ్రహం

మహబూబ్‌నగర్, మార్చి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఎండ తాపం పెరుగుతున్న వేళ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కనీస నీడ కూడా దక్కకుండా "టెంట్" చుట్టూ చిల్లర రాజకీయాలు ముదురుతున్నా యనే విమర్శలు మహబూబ్‌నగర్‌లో వినిపిస్తున్నాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న 5 రూపాయల భోజన కేంద్రం వద్ద చినిగి పోయి వున్న టెంట్ స్థానంలో కొత్త టెంట్ ఏర్పాటు విషయంపై మున్సిపాలిటీ సిబ్బంది వ్యవహారం వివాదాస్పదంగా మారింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి జిల్లా జేఏసీ అధ్యక్షుడు ఎస్. రాజేందర్ రెడ్డి స్వంతంగా ₹13 వేల రూపాయలు సదరు టెంట్ షాప్ యజమాని కి ఇచ్చి టెంట్ వేయాలని 15 రోజుల క్రితమే సూచించినట్లు సమాచారం. అయితే ఇప్పటికీ ఆ టెంట్ ఏర్పాటు కాకపోవడం, మున్సిపాలిటీ సిబ్బంది అడ్డుకుంటున్నా రనే ఆరోపణలు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి.

"నీడకైనా అనుమతులా..?" పేదలకు తక్కువ ధరలో భోజనం అందించే కేంద్రం ముందు కనీస నీడ కల్పించడమే పెద్ద సమస్యగా మారిందా? "బతుకుదెరువు కోసం వచ్చిన వారికి ఎండలోనే కూర్చోమంటారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "చెట్టుకింద కూర్చోమన్నా చలికాలం, టెంట్ వేయొద్దన్నా ఎండకాలం" అన్నట్టుగా పరిస్థితి తయారైందని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. 13 వేల టెంట్... పై అక్కసు ఎవరికి..– పేరు వస్తుందని దురుద్దేశంతో అడ్డుకున్నారా.?

టెంట్ కోసం డబ్బులు ఇచ్చారు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయినా అమలు మాత్రం లేదు. ఇక్కడే అసలు ప్రశ్నలు మొదల వుతున్నాయి.

మున్సిపాలిటీ అనుమతి లేకపోవడమే కారణమా?




లేక "ఎవరు పెట్టారు?" వారికి పేరు వస్తుందన్న రాజకీయ లెక్కలేనా?

పేదల అవసరాల కంటే పేరు ప్రతిష్టలే ముఖ్యమా.? అనే ప్రశ్న ప్రజల మదిలో తొలుస్తుంది.

"ఒకరికి పేరు వస్తుందనే భయంతో టెంట్ కూడా వేయనివ్వకపోవడం ఎంతవరకు న్యాయం.?"

"ఒక్క గిన్నె అన్నం తినే చోట కూడా రాజకీయాలు చేస్తే... ప్రజాసేవ ఎక్కడ?" అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాలిటీ మౌనం – సందేహాల మబ్బులు

ఈ వ్యవహారంపై మున్సిపాలిటీ నుంచి స్పష్టమైన వివరణ రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా కనిపించే "టెంట్" అంశం ఎందుకు ఇంత వివాదాస్పదమైందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజలకు అవసరం "నీడ"... కానీ అందిస్తున్నది "నేడూ – రేపూ" అనే రాజకీయ వాగ్దానాలేనా.?

"ఒక ప్లేట్ అన్నం ముందు నీడ కూడా లేకపోతే... ఆ అభివృద్ధి ఎవరికోసం.?" 'ఇదేనా ప్రజా పాలనలోని మార్పు'

మహబూబ్‌నగర్‌లో ఈ ప్రశ్నకు సదరు ప్రజా ప్రతినిదులు సమాధానం చెప్పాల్సినఅవసరం ఎంతైనా ఉంది...

# టెంట్‌పై కూడా రాజకీయాలా.? పేదల నీడపై చిల్లర రాజకీయాలు ఆపండి!"

## - భోజన కేంద్రం వద్ద టెంట్ వివాదంపై శ్రీనివాస్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు

మహబూబ్‌నగర్, మార్చి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ బస్టాండ్ సమీపంలోని ₹5 భోజన కేంద్రం వద్ద టెంట్ ఏర్పాటు అంశం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో





స్పందిస్తూ, పేదలకు కనీసం తినే చోట నీడ కూడా కల్పించకపోవడం దారుణమని మండిపడ్డారు. భోజనం కోసం వచ్చే బడుగు, బలహీన వర్గాల ప్రజలు మండుతున్న ఎండలో ఇబ్బందులు పడుతుంటే, వారికి నీడ కల్పించాల్సిన బాధ్యత ఉన్న నాయకులు టెంట్ విషయంలోనే రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. "నీడకూ అడ్డంకులా?" "పేదలు తినే చోట కనీసం టెంట్ వేయడానికి కూడా అడ్డంకులు సృష్టించడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించిన శ్రీనివాస్ గౌడ్, ఇది ప్రజాసేవ కాదని, చిల్లర రాజకీయాలేనని తీవ్రంగా విమర్శించారు.

"పేరు కోసం కాదు... సేవ కోసం పని చేయాలి"

ఎవరు టెంట్ వేస్తే వారికి పేరు వస్తుందనే ఆలోచనతో అడ్డుకోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించడమే ప్రధాన కర్తవ్యం కావాలని, పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యం కావాలని స్పష్టం చేశారు.

ప్రజల్లో ఆగ్రహం!

ఈ వ్యవహారంపై స్థానిక ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఒక ప్లేటు అన్నం తినే చోట కూడా రాజకీయాలు చేస్తే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి" అని వారు అంటున్నారు.

"పేదల కోసం ఏర్పాటు చేసిన భోజన కేంద్రం వద్ద టెంట్ వేయడానికే ఇంత వివాదం అవసరమా?" అన్న ప్రశ్న ఇప్పుడు మహబూబ్‌నగర్‌లో వినిపిస్తోంది. "అన్నం ఇస్తే సరిపోదు... నీడ కూడా ఇవ్వాలి" అనే సందేశాన్ని ఈ ఘటన మళ్లీ గుర్తు చేస్తోంది.

# గ్రామీణ రైతులు, చిన్న వ్యాపారులకు సులభ రుణాలపై కలెక్టర్ దృష్టి

మహబూబ్‌నగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. బుధవారం మహబూబ్‌నగర్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డీసీసీబీ సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డీసీసీబీ ఇన్‌చార్జ్ సీఈఓ సి. రవికాంత్ రెడ్డి గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నిర్వహించిన లావాదేవీలు, రుణాలు, డిపాజిట్లు, లోన్ రికవరీ, డిఫాల్టర్ల వివరాలను సభ్యులకు వివరించారు. పరిపాలన నివేదికతో పాటు ఆర్థిక ఫలితాలను కూడా సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 25 నాటికి బ్యాంకు డిపాజిట్లు సుమారు ₹489 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. బ్యాంకు ద్వారా ఇప్పటివరకు ₹753 కోట్ల స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు, ₹1393 కోట్ల దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, అలాగే వ్యవసాయేతర రుణాలు వివిధ అవసరాలకు రైతులు, వినియోగదారులకు అందించినట్లు వెల్లడించారు. రుణ వసూళ్లలో పురోగతి సాధిస్తూ నిరర్థక ఆస్తులను 2.86 శాతానికి తగ్గించామని తెలిపారు. ఆర్బీఐ అనుమతితో త్వరలో యూపీఐ సేవలు, 14 కొత్త బ్రాంచ్‌లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. సొసైటీలలో ఉన్న మొండి బాకాయిలు, అసమతుల్యతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ₹2500 కోట్ల బిజినెస్ టర్నోవర్ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే ₹2400 కోట్ల టర్నోవర్ సాధించామని తెలిపారు.

సహకార రంగాన్ని బలోపేతం చేసి రైతులు, చిన్న వ్యాపారులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు పథకాలు, రుణాలపై అవగాహన లేని ప్రజలకు స్పష్టమైన



సమాచారం అందించి చైతన్యం కల్పించాలని అన్నారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేసి పునరుద్ధరణలు పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మహిళా స్వయం సహాయక సంఘాలు, పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న వారికి కూడా రుణాలు విస్తరించాలని, వీరు మంచి రీపేమెంట్ సామర్థ్యం కలిగిన వర్గమని పేర్కొన్నారు. డిపాజిటర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని వర్గాలకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణ రికవరీ సమస్యలు ఉన్నచోట అధికారులు గ్రామాలకు వెళ్లి కారణాలు తెలుసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు. డీసీసీబీకి ఎన్నికైన పాలక మండలి లేకపోవడంతో నియమిత సభ్యులు, అధికారులు ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకోరాదని స్పష్టం చేశారు. ముఖ్య నిర్ణయాల ముందు కలెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా ఆర్బీఐ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు. తొలుత ఐదుగురు సభ్యుల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో బ్యాంకు పాలసీలు, పనితీరు, ఆర్థిక పరిస్థితులు, ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ రవికాంత్ రెడ్డి, తెలంగాణ కోఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంక్ డీజీఎం బి. బాలు, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, డీసీఓ కృష్ణ, బ్యాంకు అధికారులు, పీఐసీ ఆడిటర్లు, సీనియర్ ఇన్స్పెక్టర్లు మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు సీఐ అవగాహన

## -విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలి: సీఐ రాంలాల్ రాథోడ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 25 (ప్రజా జ్యోతి): రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే మీ కుటుంబ సభ్యులకు పాటు మన పక్కన వారికి కూడా రోడ్డు భద్రత నియమాల గురించి వివరించి వారు పాటించవలసిన జాగ్రత్తలను గుర్తు చేసినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సీఐ రాంలాల్ రాథోడ్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో 'అర్రైవ్ అలైవ్ ' థర్డ్ ఫేజ్ కార్యక్రమం భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.



ఈ కార్యక్రమానికి మక్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వేసుకోవాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, కాబట్టి నియంత్రిత వేగంతో వాహనాలు నడపాలని తెలిపారు.

విద్యార్థులు రోడ్డు మీద నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ రోడ్డు దాటకూడదని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు గురించి అవగాహన కలిగి ఉండటం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని వివరించారు. "ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే ''అర్రైవ్ అలైవ్ ' కార్యక్రమం లక్ష్యం" అని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎస్సై రేవతి, కానిస్టేబుల్స్ బలరాం, మహేష్,డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్సై కి ఘన సన్మానం

చిన్నంబావి, మార్చి 25 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి. రామన్ గౌడ్‌ను కొప్పునూర్ గ్రామ ఉప సర్పంచ్ అగ్గన్న గారి సుదర్శన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు



అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ఎండాకాలం నేపథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మండలాన్ని శాంతి భద్రతల పరంగా ఆదర్శంగా నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ నూతన ఎస్ఐకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంకుమీది చక్రధర్ రెడ్డి, కేశిరెడ్డి శ్రీను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ప్రతిష్ట..... గరుడ స్తంభం

కొల్లాపూర్ మార్చి 26 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మండలం పరిధిలో ఉన్న సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామిగుడి ప్రతిష్ట గరుడ స్తంభం ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుండగా అపశృతి చోటు చేసుకున్నది.ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఉపవాసాలు ఉండి నియమా నిధిష్ఠతో





భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు మూడు రోజులుగా వేద పండితుల బ్రాహ్మణులతో వేదమంత్రాలు మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి. బుధవారం రోజు వీరాంజనేయ అభయాంజనేయ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించే కార్యక్రమం జరుగుతున్న సమయంలో గజస్థంభం మధ్యలో రెండు భాగాలు గా విరిగిపోయింది. అనంతరం ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి దాత గజస్తంభం దాత కురువం దాస్ మల్లేష్ 75 లక్షలను గుడికి విరాళం అందజేశారు అదేవిధంగా గరుడ స్తంభానికి నాలుగు లక్షల 50 వేల రూపాయలు విరాళం అందజేసిన దాత కురువం దాస్ మల్లేష్, గజ స్థంభం ఎత్తు 35 అడుగులు, వెడల్పు మూడు అడుగులు.ఆస్తంభానికి విరాళం నాలుగు లక్షల 50 వేల రూపాయలు ఇచ్చిన కురువం దాస్ మల్లేష్, సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టకు చూడడానికి వచ్చిన చుట్టుముట్టు పక్కన గ్రామాల నుంచి వేలాది జనము ఆంజనేయ స్వామిని దర్శనం తీసుకోవడానికి తరలివచ్చిన భర్త జనం. బుధవారం రోజు వీరాంజనేయ అభయ ఆంజనేయ స్వామిని గుడిలో విగ్రహాన్ని ప్రతిష్ట జరిగిన తరుణంలోనే గరుడ స్తంభంని క్రేనుల సహాయంతో గజ స్తంభాన్ని నిలబెడుతుంటే రెండు భాగాలుగా విరగడం గ్రామానికి అపశృతి ఉంటుందని చూడడానికి వచ్చిన భక్తుల మాటలు అనుమానాలు, బుధవారం రోజు సోమశిల లో ఆంజనేయ స్వామి గుడి విగ్రహం ప్రతిష్ట జరుగుతున్న కార్యక్రమానికి చూడడానికి వచ్చిన చుట్టుముట్టు పక్కల గ్రామాల ప్రజలు. గజ స్తంభాన్ని రెండు క్రేనులతో సహాయంతో పట్టాలతో స్తంభానికి గట్టిగా కట్టి క్రేనుల సహాయంతో పైకి లేపగా గజస్తంభం లేపుతుండగా రెండు భాగాలుగా విరిగినది, అక్కడి నుండి భక్తులు పగిలిపోయారు.విరిగిన గజ స్తంభాన్ని చూసి భక్తులు రకరకాలుగా మాటలాడడం అలజడి మొదలైంది. ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రజలు ఒక నిర్ణయం తీసుకొని మరల ఈ రోజే ఇదే ముహూర్తం ముగించే లోపు గజస్తంభాన్ని ఇంకొకటి తీసుకువచ్చి ప్రతిష్టించాలని గ్రామ కమిటీ ప్రజలు అనుకున్నారు. అనంతరం సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని చూడడానికి వచ్చిన బంధువులకు చుట్టాలకు పసుపు కుంకుమ శీరషారాలు పెట్టి ఒడిబియాలు పోయవచ్చు అని వేద పండితులు అయ్యవారు భక్తులకు ప్రజలకు వివరించారు. ఈరోజు రాత్రి 12 గంటల వరకు అయినా సరే ఆంజనేయ స్వామి గుడి ముంగట గజ స్తంభాన్ని ప్రతిష్ఠించవచ్చు అని వేద మంత్రాలు చదివిన పండితులు, పురాణాలు చదివిన పండితులు వచ్చిన పూజారులు వివరించారు.

# జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీలత రెడ్డి

మల్దకల్ మార్చి 25(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా శ్రీలత రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆమె గతంలో హైదరాబాదులోని ఎం.ఏ.ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తూ,ఇటీవల పదోన్నతి పొంది మల్దకల్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మల్దకల్ జూనియర్ కళాశాలకు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.స్వయంభూ తిమ్మప్ప స్వామి ఆశీస్సులు,ప్రభుత్వ సహకారం,స్థానిక ప్రజాప్రతినిధులు, అధ్యాపకుల సహకారంతో కళాశాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు,తల్లిదండ్రులు కూడా కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు ఆమెను శేషవస్త్రంతో సత్కరించారు.నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీలత రెడ్డికి కళాశాల పూర్వ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజు,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణ శివారులోని మెడికల్ కాలేజ్ సమీపంలో గల డంపింగ్ యార్డ్ ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి మీదకి వచ్చిన చెత్తాచెదారంను జెసిబి సహాయంతో క్లియర్ చేయించడం జరిగింది. ప్రజల రాకపోకలకు అంతరాయలేకుండా,దుర్వాసన, అనారోగ్య సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేయాలని,పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని,చెత్తను సకాలంలో తరలించి,శాస్త్రీయంగా నిర్వీర్యం చేయాలని.ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగకుండా,డంపింగ్ యార్డ్ వద్ద సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి,అయూబ్ ఖాన్,పొన్నాల మనిషా ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట ప్రభాకర్, కీసర వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం

### సర్పంచ్ కనుకుంట్ల మంజుల



**రాయపర్తి మార్చి 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల ఆధ్వర్యంలో సిసి రోడ్లు పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపురం గ్రామం అభివృద్ధిలో ముందు తీసుకెళ్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్ పాల్గొన్నారు. వార్డు సభ్యులు అవి రెడ్ల అశోక్ కన్నబొన రాజు, పులుగుజ్జ వినోద, కనుకుంట్ల లక్ష్మి ,గోగుల వెంకటలక్ష్మి , మాజీ సర్పంచ్ ఎన గందుల మురళి మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## అప్సెట్ ప్రైజ్ లేక పర్వతగిరి తైబజార్ వాయిదా.. మళ్ళీ 28 న నిర్వహణ..



**పర్వతగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించాల్సిన అంగడి (షాపుల) రూముల వేలం కార్యక్రమం ఆశించిన స్థాయిలో అప్సెట్ ప్రైజ్ (కనీస ధర) రాకపోవడంతో వాయిదా వేయబడింది. ఉదయం నుంచి నిర్వహించిన ఈ వేలం ప్రక్రియలో పలువురు ఆసక్తి చూపినప్పటికీ, గ్రామపంచాయతీ నిర్ణయించిన కనీస ధరకు సరిపడే విధంగా ఎవరూ బిడ్ చేయకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామపంచాయతీ ఆదాయ వనరులను పెంపొందించే ఉద్దేశంతో అంగడుల వేలాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కనీస ధర కంటే తక్కువకు అంగడులను కేటాయించడం వల్ల పంచాయతీకి నష్టం కలగకుండా ఉండేందుకు వేలాన్ని వాయిదా వేయడం సమంజసమని అధికారులు పేర్కొన్నారు. ఇక, ఈ వేలాన్ని మరల మార్చి 28, 2026న అదే ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసక్తి గల వ్యాపారులు, వ్యక్తులు ముందుగానే అవసరమైన డిపాజిట్ చెల్లించి, వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చని సూచించారు. ఈసారి మరింత పోటీ వాతావరణంలో వేలం జరగాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆదాయం కీలకమని, అందుకే సరైన ధరకు అంగడులను కేటాయించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎంపీవో శేషు కూడా ఆసక్తి గల వారంతా 28వ తేదీన జరిగే వేలంలో పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత రమేష్, కార్యదర్శి రఘు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు కంటి అద్దాల పంపిణీ



**పర్వతగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినుల కోసం ఆర్ బి ఎస్ కె (రాష్ట్ర బాల ఆరోగ్య కార్యక్రమం) వర్ధన్నపేట మొబైల్ హెల్త్ టీం--బి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షలు ఫలప్రదంగా నిలిచాయి. 23-01-2026న నిర్వహించిన కంటి పరీక్షల్లో కొంతమంది విద్యార్థినుల్లో కంటి సమస్యలు గుర్తించగా, వారికి అవసరమైన చికిత్స చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 25-03-2026న మొత్తం 15 మంది విద్యార్థినులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల సిబ్బంది కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి సేవలు అందించడం అభినందనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెల్త్ టీం బి సభ్యులు గణేష్ యాదల మెడికల్ ఆఫీసర్, రజిత మెడికల్ ఆఫీసర్, స్వాతి ఫార్మసీ ఆఫీసర్, అమూల్య ఆప్టోమెట్రిస్ట్, సమీనా తదితరులు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో ఘనంగా ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు



**హనుమకొండ మార్చి 25 (ప్రజా జ్యోతి) :** వరంగల్‌లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. యువ నాయకుడు దేవర విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రతాపరుద్రుడు చిత్రపటానికి పూలమాలలు అర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాకతీయుల చరిత్ర, వారసత్వాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిను ఒప్పించి కాకతీయ ఉత్సవాలను నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాకతీయ కాలంనాటి దేవాలయాల అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ కాకతీయ చరిత్రను వివరించారు. క్రీస్తుశకం 1296 నుండి 1326 వరకు ప్రతాపరుద్రుడు పాలన సాగించారని, ఆయన వీరత్వం, పాండిత్యం, దయాదాక్షిణ్య గుణాలు విశేషమని చెప్పారు. ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాధిపతి మాలిక్ కాఫూర్ దండయాత్రలను ప్రతాపరుద్రుడు ధైర్యంగా ఎదుర్కొన్నట్లు చరిత్రలో ప్రస్తావించబడిందన్నారు. కాకతీయుల కాలంలో కళలు, సాహిత్యం, శిల్పకళ, దేవాలయ నిర్మాణం విశేషంగా అభివృద్ధి చెందాయని, వరంగల్ కోట, రామప్ప దేవాలయం, వేయి స్తంభాల దేవాలయం వంటి అనేక చారిత్రక కట్టడాలు వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. గొలుసుకట్టు చెరువుల నిర్మాణం ద్వారా సాగునీటి వనరులు అభివృద్ధి చేసి రైతుల సంక్షేమానికి కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బుద్ధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోటా వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, సురేందర్, రజవలి, జక్కుల రవీందర్ యాదవ్, తాడిశెట్టి విద్యాసాగర్, తోట పవన్, కుమార్ యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మతాల నాయకులు కూడా హాజరై సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు కాకతీయుల వారసత్వం, చరిత్రపై అవగాహన కల్పిస్తూ ప్రతి డివిజన్‌లో ప్రతాపరుద్రుని జయంతి ఉత్సవాలను నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# వేయి స్తంభాల దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు - విశ్వక్సేన పూజ

**హనుమకొండ, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఏడవ రోజు కార్యక్రమాలలో భాగంగా విశ్వక్సేన పూజను పాంచరాత్ర ఆగమాను సారంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో పంచసూక్తాలతో, చతుర్వేద మూలమంత్రాలతో స్వామివారికి అర్చనాది సేవలు నిర్వహించి, షోడశ గుణదాముడిగా అలంకరించారు. ప్రముఖ కమ్మ సంఘం రాష్ట్ర నాయకులు చిన్న కోనయ్య-ధనలక్ష్మి దంపతుల సౌజన్యంతో తూర్పు గోదావరి జిల్లా నుండి తెప్పించిన లక్ష తులసీ దళాలతో లక్ష తులసి నామాలతో ప్రత్యేక తులసి దలార్చన నిర్వహించారు. అనంతరం పాయసాన్న నైవేద్యం సమర్పించి, నీరాజనం, మంత్రపుష్పములు సమర్పించారు.తదుపరి యాగశాలలో నవగ్రహ రుద్రహోమంతో పాటు మహా సుదర్శన హోమం నిర్వహించారు. ఈ వేడుకలు భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో కొనసాగాయి.ఈ సందర్భంగా శ్రీరాముడు మహిమను వివరిస్తూ పండితులు ప్రసంగించారు. విధిని అనుసరించి జీవించిన ఆదర్శ మూర్తి, ఉత్తమ కుమారుడు, ఆదర్శ సోదరుడు, ధర్మ స్వరూపి అయిన భర్తగా, ప్రజాహితాన్ని కాంక్షించిన రాజుగా శ్రీరాముడు "మర్యాద పురుషోత్తముడు"గా లోకమన్నన పొందినట్లు తెలిపారు.వాల్మీకి మహర్షి రచించిన రామాయణంలో



శ్రీరాముని షోడశ గుణాలను ప్రస్తావిస్తూ - గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యవాక్య పరిపాలకుడు, ధృఢవ్రతుడు, చరిత్రవంతుడు, సర్వభూతహితుడు, విద్యావంతుడు, సమర్థుడు, ప్రియదర్శనుడు, ఆత్మవాన్, జితక్రోధుడు, ధ్యుతిమంతుడు, అనసూయకుడు, భయంకర పరాక్రమశాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, వైష్ణవ పండితుడు చెరుకుపల్లి శ్రీవాత్సవ చార్యులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు.

# వరంగల్ డీసీసీబీ మహాజనసభ ఘనంగా నిర్వహణ





**హనుమకొండ, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) ప్రధాన కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు బ్యాంకు ఇన్‌చార్జ్ చాహత్ బాజ్ ఫాయ్ అధ్యక్షతన మహాజనసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు పరిపాలన నివేదికతో పాటు 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలను సభ ముందుంచి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు కూడా సభలో ఆమోదం పొందినట్లు వెల్లడించారు.బ్యాంకు డిపాజిట్ సేకరణ, రుణాల మంజూరులో లక్ష్యాలను చేరుకుంటూ లాభాల దిశగా ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. రైతులు, సహకార సంఘాలకు సమయానికి రుణాలు అందజేస్తూ వ్యవసాయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.పాక్స్ యాక్సిలరేటరీ కార్యక్రమం కింద నాబార్డ్ సహకారంతో నాలుగు సహకార సంఘాలకు డ్రోన్లు అందించడంతో పాటు జనౌషధి కేంద్రాల స్థాపనకు తక్కువ వడ్డీపై రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇతర సంఘాలు కూడా ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్లు చంద్రశేఖర్, రవి మాట్లాడుతూ, పాక్స్ యాక్సిలరేటరీ కార్యక్రమం ద్వారా సహకార సంఘాలను బలోపేతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి రైతులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా సహకార అధికారులు మాట్లాడుతూ, సహకార రంగ అభివృద్ధికి బ్యాంకులు మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారులు సంజీవరెడ్డి, నీరజ, వాల్య నాయక్, కోదండ రాములు, వరలక్ష్మి, రామ్మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ, తోటపంటల శాఖ, మత్స్యశాఖ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, బ్యాంకు సీఈఓ వజీర్ సుల్తాన్, ప్రధాన మేనేజర్ ఉషశ్రీ, ఉప ప్రధాన మేనేజర్ అశోక్, ప్రత్యేక విధుల అధికారి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాల దందా

- చట్టాలపై నిర్లక్ష్యం!
- నిబంధనలు తుంగంలో తొక్కిన అధికారులు

**ఏటూర్ నాగారం మార్చి 25 ప్రజా జ్యోతి :** ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులను రక్షించాల్సిన అధికారులు తాము కాపాడాల్సిన చట్టాలకే తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గిరిజనేతరులు అక్రమంగా కమర్షియల్ బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ, గ్రామ పంచాయతీ అధికారులు మౌనం వహించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. సమాచారం ప్రకారం, అనుమతుల పేరుతో లక్షల రూపాయల ముడుపులు తీసుకుని గిరిజనేతరులకు అధికారులు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా 5వ షెడ్యూల్, 1/70 చట్టాలకు విరుద్ధంగా ఈ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో భూములు గిరిజనేతరులకు బదిలీ చేయరాదన్న నిబంధనలు ఉన్నప్పటికీ, అవి పూర్తిగా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చిన తరువాత కూడా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. గిరిజన సంఘాలు, స్థానిక ప్రజలు ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందిస్తూ, అక్రమ



నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని 5వ షెడ్యూల్, 1/70 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, గిరిజన హక్కులను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాల పరిపాలనపై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నూతన గృహ ప్రవేశంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు

**పర్వతగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు ముఖ్య అతిథిగా పాల్గొని గృహ యజమాని పాషా (క్యాంటీన్)కు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబం అభివృద్ధి చెందాలని, ఇంటి వాతావరణం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లూనావత్ పంతులు, మాజీ జడ్పీ సభ్యులు మహ్మద్ సర్వర్, నాయకులు గోనె సంపత్, కంటెం ఏకాంతం, కొండా వెంకన్న, మాజీ ఉపసర్పంచ్‌లు రాపోలు యాకయ్య, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డీవీఆర్ ధర్మకాంట ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**దామెర, మార్చి 25 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేట గ్రామ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన డీవీఆర్ ధర్మకాంటను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు, వ్యాపారులకు ధర్మకాంట ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల తూకం ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. స్థానిక ప్రజలు, రైతులు ఈ ధర్మకాంటను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ధర్మకాంట ఏర్పాటుచేసిన నిర్వాహకులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఆర్ ధర్మకాంట యజమాని గండు దివాకర్, గండు రామకృష్ణ, జాకీర్ అలీ, కోనాటి సునీల్ రెడ్డి, కాంతాల కేశవరెడ్డి, కన్నెబోయిన రమేష్, కూనాటి రామకృష్ణా రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఏ తెలుగు సెమిస్టర్ పరీక్షల ఫీజు నోటిఫికేషన్


**హనుమకొండ మార్చి 25 (ప్రజాజ్యోతి) :** వరంగల్ హంటర్ రోడ్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిధిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో ఎంఏ తెలుగు కోర్సు సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లింపులపై నోటిఫికేషన్ విడుదలైంది.జానపద గిరిజన విజ్ఞాన పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. 2025--2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంఏ తెలుగు మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్, అలాగే రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షల ఫీజును 2026 ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు చెల్లించాలని సూచించారు. విద్యార్థులు తమ దరఖాస్తు ఫారాలను పీఠం కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదనంగా, ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 99891 39136, 99894 17299 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పోషకాహార విలువలపై అవగాహన పెంపొందించుకోవాలి



**ఆత్మకూరు, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** పోషకాహార విలువలపై గర్భిణీలు, బాలింతలు, అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీస్ సూపర్వైజర్ నసీమా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజలకు ప్రాణాలిక 99 రోజుల కార్యచరణలో భాగంగా బుధవారం కామారం గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, ఆశాలకు, ప్రీ స్కూల్ పిల్లలకు నసీమా పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. అంగన్ వాడీ ల ద్వారానే పిల్లలో ఎదుగుదల ఉంటుందని, అంగన్ వాడీలో నాన్న ఏమైనా పౌష్టికాహారం అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట లక్ష్మి, టీచర్ రజిత ఆశ వర్కర్ సుగుణ, ఆయా మాలతీ, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతం



**పర్వతగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి పంచాయతీ అధికారిగా రాజీవ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి శంకర్ , మండల పంచాయతీ అధికారి శేషు పాల్గొన్నారు. విభిన్న గ్రామాల నుండి వచ్చిన వార్డ్ మెంబర్స్ ఈ శిక్షణలో పాల్గొని గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అవగాహన పొందారు. ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ బృందం సభ్యులు పాల్గొని, వార్డ్ మెంబర్స్‌కు ప్రాక్టికల్‌గా మార్గదర్శనం చేశారు. అధికారులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో వార్డ్ మెంబర్స్ కీలక పాత్ర పోషించాలని, ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామ పాలనలో సమర్థత పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.



# తండ్రి పేరును నిలబెట్టిన మహనీయుడు

## ఎస్సీ కాలనీకి అండగా నిలిచిన విక్రమ్ రెడ్డి: గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య
## విక్రమ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళుల ర్పించిన గ్రామస్తులు

తుంగతుర్తి, మార్చి 25,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన రాజకీయ కురువృద్రుడు, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ తప్పట్ల



ఎల్లయ్య ఆయన సేవలను తన పాటతో హృదయపూర్వకంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన తండ్రి దాయం రాజిరెడ్డి పేరును నిలబెట్టే విధంగా ఎస్సీ కాలనీకి ఆయన పేరున రాజానగర్ కాలనీ ఏర్పాటు చేసి కాలనీ అభివృద్ధికి విక్రమ్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో నివసించే ప్రజలకు కమ్యూనిటీ హాల్ నిర్మించడంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు విక్రమ్ రెడ్డి ఎప్పుడూ ముందుండేవారని సర్పంచ్ గుర్తుచేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఆయన చూపిన చొరవ, తన తల్లి దాయం శశిరేఖ రాజిరెడ్డి పేరున గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. నవీన యువజన సంఘం ఏర్పాటు చేసి ఎంతోమంది క్రీడాకారులను గ్రామానికి అందించి గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విక్రమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని భావోద్వేగంతో ఆయనను స్మరించారు.

# నూతన డీసీసీ సభ్యులకు కౌన్సిలర్ లకు ఘన సన్మానం

భువనగిరి,మార్చ్25 (ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లోని ఎమ్మెల్యే, క్యాంపు,కార్యాల యం లో ఇటీవల నూతనం గా డీసీసీ,వైస్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి లుగా ఎన్నికైన ఎస్సి, మైనారిటీ,లకు మరియు, వార్డు,కౌన్సిలర్ లకు యాదాద్రి భువనగిరి,జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేజుర్రహేమాన్ చిస్తీ



ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలోఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీ లకు అన్ని పదవులలో,సమన్యాయం జరుగుతుందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ లొ కష్టపడి పని చేసే వారికి ఖచ్చితంగా పదవులు వస్తాయని ఎమ్మెల్యే కుంభం తెలిపారని అన్నారు.మరియు నూతనంగా,ఎన్నికైన వారు ఎమ్మెల్యే కుంభం నాయక త్వాన్ని బల పర్చాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుళ్లాలని అన్నారు.అలాగే రాబోయే 2029ఎన్నికల్లో మరో సారి భువనగిరి ఎమ్మెల్యే గా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించుకోవాలని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లొ దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య,బాబు రావు మజహర్, ఆబెద్ అలీ చుక్క స్వామి,షఫీక్ అహ్మద్ బబ్లు, జహంగీర్,అక్తర్,బుర్హాన్ విగ్నేష్ బొంత నర్సింహా బబ్లు, జహంగీర్ ఈరపాక నర్సింహా యూనుస్ అజహర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ వాలిడేషన్ చట్టం 2025 రద్దు చేయాలి

గరిడేపల్లి,మార్చి 25(ప్రజా జ్యోతి): పెన్షన్ వాలిడేషన్ చట్టం 2025ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్



చేస్తూ గరిడేపల్లి మండలంలో రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ స్రవంతికి బుధవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుందరి నాగయ్య మాట్లాడుతూ,ఈ చట్టం అమలులోకి వస్తే 2026 జనవరి 1కు ముందు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పి.ఆర్.సి. ప్రయోజనాలు, డి.పి.ఆర్.లు వర్తించవని తెలిపారు.ఇది దాదాపు 54 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సేవలందించిన పెన్షనర్లకు తీవ్రమైన అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెన్షనర్ల హక్కులను హరించే ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని,వారికి న్యాయం చేయాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.పెన్షనర్ల సంక్షేమం కాపాడాలని,వారి హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలి అని సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అందె సత్యనారాయణ తో పాటు వివిధ వర్గాల రిటైర్డ్ ఉద్యోగ సంఘాల మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు పాలిట శాపంగా వ్యాలిడిషన్ చట్టం

## వ్యాలిడిషన్ చట్టం రద్దు చేయాలి.. కోదాడ ఆర్డీవోకు పెన్షనర్ల వినతి
## రాష్ట్ర పెన్షనర్ల సంఘం అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

కోదాడ టౌన్, మార్చి25 ( ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యాలిడిషన్ చట్టం2025 దేశంలోని లక్షలాది మంది పెన్షనర్ల జీవితాల్లో అంధకారం నింపుతుందని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా పెన్షనర్ల సంఘం పిలుపుమేరకు బుధవారం కోదాడలో ఈ చట్టానికి వ్యతిరేకంగా కోదాడ సంఘ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు.జనవరి 1, 2026 కంటే ముందు పదవీ విరమణ చేసిన





వారికి డీఏ,పీఆర్సీ ప్రయోజనాలు ఉండవని చెప్పడం పెన్షనర్ల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు,అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ శంబయ్య, ఈసీ మెంబర్ బాలేమియా, మణిరం తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చైతన్యం, టూరిజానికి వేగం పోచంపల్లిపై కలెక్టర్ ఫోకస్

## వస్త్రాల గ్రామం నుంచి టూరిజం కేంద్రంగా పోచంపల్లి ఎదుగుదల పథంలో
## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు



పొందిన పోచంపల్లి చేనేతను మరింత అభివృద్ధి చేసి, ఈ ప్రాంతాన్ని టూరిజం మరియు చేనేత హబ్‌గా తీర్చిదిద్దేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం పోచంపల్లి మండల కేంద్రంలో ఆయన పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా టూరిజం పార్క్ మరియు చేనేత వృత్తిదారుల నివాసాలను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ బృందంతో కలిసి పరిశీలించారు. పోచంపల్లి చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షిస్తూ, పనులను వేగవంతం చేసి టూరిజం దృష్ట్యా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అనంతరం పోచంపల్లి చేనేత సహకార సంఘాన్ని సందర్శించిన కలెక్టర్, ఇక్కత్ వస్త్ర ఉత్పత్తులను పరిశీలించారు. చేనేత కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు, సంక్షేమం, ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు. చేనేత రంగానికి మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని, నూతన డిజైన్ల అభివృద్ధికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తదుపరి జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణపై





వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి, శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే జలాల్‌పూర్ గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ మరియు లేక్ వ్యూ పార్క్‌ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కౌన్సిలర్ రూ.5,000 సాయం

భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన కొండమడుగు పెద్ద లక్ష్మయ్య ఇటీవల మరణించారు. బుధవారం



రోజున స్థానిక కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి, కాంగ్రెస్ 2వ వార్డు అధ్యక్షుడు ఇట్టమోని మహేష్, కొండమడుగు శ్రీకాంత్, బండారు వినోద్ రెడ్డి, మీసాల స్వామి, కొండమడుగు చంద్రయ్య, రామచంద్రం, పోషయ్య, పోతాగళ్ల మల్లయ్య, కొండమడుగు సత్తయ్య, మల్లయ్య, యువజన నాయకుడు కొండమడుగు భాను తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ బహుకరణ

గరిడేపల్లి,మార్చి 25 (ప్రజా జ్యోతి): విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ ప్రాథమిక పాఠశాలకు దాతలు పూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను బహుమతిగా అందజేశారు.లింగబోయిన రామకృష్ణ,సతీష్ కుమార్ జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ లింగబోయిన త్రిపురాంబ




సుమారు రూ.12,000 విలువైన వాటర్ ఫిల్టర్‌ను పాఠశాలకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపాటి కవితా జానయ్య, పాఠశాల ఏఎంసీ చైర్మన్ ఇంజమూరి గురవమ్మ, ఉప సర్పంచ్ మధర్, మాజీ సర్పంచులు ఎడపల్లి చంద్రారెడ్డి, తోకల రామాంజనేయులు, గుడుగుంట్ల బిక్షం, డాక్టర్ అఖిల్ కిషోర్, గ్రామ కార్యదర్శి ప్రేమలత, ఉపాధ్యాయుడు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన భారత పౌరులందరూ ఓటర్ల జాబితాలో చేర్చబడతారు

## ఆలేరు మండల తాసిల్దార్ ఆంజనేయులు

ఆలేరు మార్చి 25 ప్రజా జ్యోతి: భారత ఎన్నికల సంఘం చేపట్టే ఒక ఆఫీసర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ ఈ స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ కు సంబంధించిన షెడ్యూల్ త్వరలో వెలుబడుతుందని ఆలోపు బిఎల్వోలు





అందరూ మ్యాపింగ్ చేసుకుని సిద్ధంగా ఉన్నట్లయితే ప్రక్రియ సులభంగా ఉంటుందని తెలిపారు. వ్యాపింగు పూర్తయినట్లయితే ముందస్తు ప్రింట్ చేసిన ఇనుమరేషన్ వారం రావడం వల్ల బిఎల్వోలు సరిగ్గా రివిజన్ చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ అశోక్, ఆర్ఐ పూర్ణచంద్రరావు, కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, భాస్కర్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విధమైన ప్రక్రియ దీని ద్వారా అర్హులైన భారత పౌరులు అందరూ ఓటర్ల జాబితాలో చేర్చబడతారని మండల తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్పెషల్ ఇంటర్సివి రివిజన్ అనేది భారత ఎన్నికల సంఘం చేపట్టే ఎస్సై ఆర్ శిక్షణలో భాగంగా బూతు లెవెల్ కార్యక్రమానికి మండల తాసిల్దార్ ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ ఈఎస్ఐ ఆర్ ద్వారా ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ జరుగుతుందని డబ్బులు ఉన్న ఓటర్లను గుర్తించి సరి చేయడం జరుగుతుందని తద్వారా సరైన ఓటర్ల జాబితా తయారవుతుందని తెలిపారు. ఎన్నికల శిక్షణాధికారులు దూడల వెంకటేష్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పెన్ పహాడ్ మండలం మార్చి 25(ప్రజా జ్యోతి): విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా యువకులకు ప్రజలకు పలు రకాల సలహాలు




సూచనలు చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు.యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు.డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దన్నారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు

# కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

## బార్ అసోసియేషన్ ఎన్నికల బరిలో అభ్యర్థులందరి నామినేషన్లు ఆమోదం

కోదాడ టౌన్, మార్చి25 (ప్రజా జ్యోతి): ఈ నెల 30న జరగనున్న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) బుధవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారి



మాధవరపు రామకృష్ణాలు వివిధ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్లన్నీ సక్రమంగా ఉన్నాయని, అందరి నామినేషన్లు ఆమోదం పొందాయని తెలిపారు. బుధవారం సాయంత్రం వరకు జరిగిన పరిశీలనలో ఎటువంటి సాంకేతిక లోపాలు లేకపోవడంతో అభ్యర్థులందరూ ఎన్నికల బరిలో నిలిచినట్లయ్యిందని వివరించారు.

# "అరైవ్ అలైవ్"తో రోడ్డు భద్రతపై జాగృతి

– ప్రతి ఒక్కరి బాధ్యతే – ప్రమాదాల నివారణ: ఎస్సై సుహాసిని



మెండోరా: మార్చి/ 25 (ప్రజా జ్యోతి): మెండోరా మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెండోరా ఎస్సై సుహాసిని హాజరై వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుహాసిని మాట్లాడుతూ, రోజురోజుకీ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐ ఎస్ ఐ హోలోగ్రామ్ కలిగిన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే రహదారిపై కుడి వైపునుంచి మాత్రమే ఓవర్టేక్ చేయాలని, అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని స్పష్టం చేశారు. "ప్రజల సహకారం లేకుండా ప్రమాదాలను తగ్గించడం సాధ్యం కాదు. ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో రూ.57 లక్షల సీసీరోడ్ల పనులకు శ్రీకారం



మెండోరా: మార్చి /25 (ప్రజా జ్యోతి) బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్ కుమార్ చొరవతో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ. 57 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మెండోరా మండలంలోని మార్కెట్ యార్డు వద్ద ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ కలిసి ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి దోహదపడే ఈ పనులు ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను కల్పిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై సుహాసిని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ చారి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్ ,కాంగ్రెస్ నాయకులు మహేష్, దేవరాజు, మోహన్ ,మౌలానా, సాయిరెడ్డి తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

– పోలీస్ కమిషనర్ స్పష్టం



నిజామాబాద్ రూరల్: మార్చి, 25 (ప్రజా జ్యోతి) జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పెట్రోల్ బంకుల వద్ద అనవసర రద్దీ, సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడుతున్నదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని స్పష్టం చేశారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రతినిధి మార్చి 25. (ప్రజాజ్యోతి) రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్సి)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి ఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

– గ్రామ సమస్యలపై హామీ



రాజంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి) బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని మండలానికి చెందిన నాయకులు కలిసి రాజంపేట మండలాల పరిధిలోని పలు గ్రామాల సమస్యలను వివరించారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదనన్న గారు సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సల్మాన్, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఆర్గొండ గ్రామ ఉప సర్పంచ్ తుల రవి, వార్డు సభ్యులు సంగమేశ్వర్, సుధాకర్ రెడ్డి, నవీన్, భాస్కర్, గ్రామ అధ్యక్షులు చౌదరి రాజు, మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడిసినల్ కెమిస్ట్రీలో నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు ప్రారంభం






నిజామాబాద్ రూరల్ మార్చి, 25 (ప్రజా జ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇన్నోవేషన్స్ ఇన్ మెడిసినల్ కెమిస్ట్రీ" అనే రెండు రోజుల జాతీయ సదస్సును ఉపకులపతి ఆచార్య టి యాదగిరిరావు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధాల తయారీ సమాజ క్షేమమే పరమావధిగా కొనసాగాలని అన్నారు. ఔషధ తయారీలో రసాయన శాస్త్ర ప్రాముఖ్యత ఎంతో గొప్పదని వివరించారు. భారత ఔషధ రంగం ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన పురోగతిని సాధించి, అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. యువ శాస్త్రవేత్తలు నిబద్ధతతో తమ లక్ష్యాలను సాధించి, దేశం ఇప్పటికే సాధించిన ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న అరబిందో ఫార్మసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ జనరిక్ మెడిసిన్, బ్రాండెడ్ మెడిసిన్‌కు తీసిపోదని స్పష్టం చేశారు. జనరిక్ ఔషధాలే సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. యువ శాస్త్రవేత్తలు జనరిక్ మెడిసిన్ పై లోతైన పరిశోధనలు చేసి వాటిని పేద ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగయ్య నాగారపు, డాక్టర్ శంకరయ్య, కన్వీనర్ డాక్టర్ సాయిలు, కో-కన్వీనర్ డాక్టర్ డి. నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డాక్టర్ ఏ. నాగరాజు, డాక్టర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ డేనియల్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సునీత, డాక్టర్ శర్మ, డాక్టర్ శ్రీకాంత్ మరియు వివిధ విభాగాల ఆచార్యులు, విద్యార్థులు భారీగా హాజరయ్యారు. సదస్సు తొలి రోజు నుంచే శాస్త్రీయ చర్చలు, పరిశోధన ప్రదర్శనలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.

## 6 లక్షల 46 వేల రూపాయలకు పలికిన గజ్యనాయక్ తండా తై బజార్



మాచారెడ్డి మార్చి 25. (ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండల కేంద్రం గజ్యనాయక్ తాండ గ్రామపంచాయతీ బుధవారం ఎంపీఓ సూచన మేరకు గ్రామ సర్పంచ్ రావుల వినోద ఆధ్వరంలో వేలంపాట నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేలంపాటలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన చిలువేరు మణిక్ సాయి (తండ్రి) నర్సా గౌడ్ 6 లక్షల 46 వేల రూపాయలకు వేలం పాటలో తైబజార్ను దక్కించుకున్నట్లు సర్పంచ్ రావుల వినోద, ఉప సర్పంచ్ బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి స్వామి, తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఆర్డీఓగా ఎన్ వై గిరి



కామారెడ్డి ప్రతినిధి మార్చి 25. (ప్రజాజ్యోతి) కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ)గా ఎన్ వై గిరి బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గా విధులు నిర్వహించిన వీణా బదిలీ పై ఎండోమెంట్ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా డిప్యుటేషన్ పై నియమించారు.

## ఇచ్చిన మాట మేరకు అభివృద్ధి పనులు

– నీటి సమస్య పరిష్కారానికి బోరు తవ్వకం



సదాశివనగర్,మార్చి 25 (ప్రజాజ్యోతి) ఇచ్చిన మాట మేరకు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి సదాశివనగర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి బోరు తవ్వకం పనులు చేపట్టినట్లు వంకాయల శిరీష-రవి తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని 3 వ వార్డులో ఇచ్చిన మాట మేరకు నీటి సమస్య కు బోరు తవ్వకం పనులు చేపట్టామన్నారు. పనులు చేపట్టినందుకు నీటి సమస్య లేకుండా బోరు తవ్వడం వల్ల నీరు సమృద్ధిగా వచ్చినట్లు తెలిపారు.

## గురుకుల పాఠశాలకు ఎంపిక



రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని గోకుల్ తండా పాఠశాల 4 వ తరగతి చదువుతున్న 9 మంది విద్యార్థులు ఇటీవలే జరిగిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాసి సీటును సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గురుకుల ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన విధ్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదిర్ అహ్మద్, టీచర్ భూపతి శ్రీనివాస్, పిల్లలకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ విజయాన్ని ప్రేరణగా తీసుకొని బాగా చదువుకొని విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను అభినందించి స్వీట్లు పంచడం జరిగింది.

## వ్యవసాయం పై విద్యార్థులకు అవగాహన





కమ్మర్‌పల్లి మార్చ్ 24,ప్రజా జ్యోతి. వ్యవసాయ విద్య లో భాగంగా కమ్మర్ పల్లి మండలం కొనసాంద్రం పాఠశాల లో విద్యార్థులను పంటపొలాలు, కూరగాయల తోటలకు క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లి వ్యవసాయం లో మెలుకువలను మరియు రసాయనాల వినియోగం , నీటి పొదుపు గురించి వ్యవసాయ ఉపాధ్యాయుడు సునుగురు హరీష్ వివరించారు దీని పై ప్రధానోపాధ్యాయిలు బద్రి మధుపాల్, గ్రామ సర్పంచు రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు క్షేత్ర స్థాయి లో వివరించడం ఎంతో మేలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమం లో పీడీ రమేష్ గౌడ్, హిందీ ఉపాధ్యాయుడు భూమయ్య మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోజువారి బజార్, సంత వేలం



ధర్పల్లి: మార్చ్/ 25 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ధర్పల్లి యొక్క తైబజార్ వేలం రోజువారి సంత మరియు వారాంతపు సశీత 2026-27 సంవత్సరానికి సంబంధించి నటువంటి వేలంపాట మండల పంచాయతి అధికారి ఆధ్వర్యంలో తేదీ 28-03-2026 శనివారం రోజున ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ఈ వేలం నందు పాల్గొనగలని జీ పి శ్రీనివాస్ తెలియజేశారు.

## విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన



ధర్పల్లి :మార్చ్/ 25 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ధర్పల్లిలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన దాని నిర్మూలన అనే అంశంపై వ్యాస రచన పోటీలు పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరిగిందని ఇందులో 90 మంది విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి తెలిపారు. వ్యాసరచన పోటీలలో మొదటి, రెండవ స్థానాలు దక్కించుకునే విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా ఎస్ శ్రీరామ్, డా బి ప్రభాకర్, డా జి శ్రీనివాస్ రెడ్డి, డా పి రవిరాజ్, డా ఎం కుమారస్వామి, డా సిహెచ్ రామచందర్, అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు మజ్జిగ పంపిణీ

– మజ్జిగ పంపిణీ చేసిన లక్ష్మీనారాయణ



సదాశివనగర్, మార్చి 25 (ప్రజాజ్యోతి) పాఠశాల విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన లక్ష్మీనారాయణ. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పాఠశాల విద్యార్థులు ఎండ తీవ్రతకు గురికాకుండా సదాశివనగర్ మండలం ముదేగం గ్రామంలో సర్పంచ్ గంగాధర్. అధ్యక్షతన సర్పంచ్ సోదరుడు లక్ష్మీనారాయణ విద్యార్థులకు ఉపాధ్యాయులకు మజ్జిగ పంపిణీ చేశారు. విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం వల్ల చాలా సంతోషంగా ఉందని లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సీట్లు కైవసం చేసుకున్న తూప్రాన్ విద్యార్థులు



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 25:** తూప్రాన్ మండలం రెడ్యానాయక్ తాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో ఈ పాఠశాల నుంచి హాజరైన నలుగురు విద్యార్థులు, నలుగురూ అర్హత సాధించడం విశేషం. ఎంపికైన వారిలో ముగ్గురు తూప్రాన్ టోల్‌గేట్ గురుకుల పాఠశాలలో, ఒకరు దాతర్‌పల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు సాధించారు. ఈ విజయానికి సాధన గురుకుల ఎంట్రన్స్ ఐటమ్ బ్యాంక్ మంచి మార్గదర్శకంగా నిలిచిందని ప్రధానోపాధ్యాయులు ఆర్ సుధాకర్ తెలిపారు. విద్యార్థుల విజయంపై మండల విద్యాధికారి డా పర్వతి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని ఈ ఫలితం మరోసారి నిరూపించింది.

## అల్లాడుతున్న వానరం.. సజ్జలే శరణ్యం!

– భానుడి సెగలు వానరాల పాట్లు





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** వేసవి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. నిప్పులు కురిపిస్తున్న ఎండకు జనం అల్లాడిపోతుంటే, నోరు లేని మూగజీవాలు నీడ కోసం నానా తంటాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ముగా జీవాల పట్ల అటు విస్మయాన్ని, ఇటు జాలిని కలిగించింది. పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో గల పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం వానరాలు వినూత్న రీతిలో సేదతీరాయి. బయట ఎండ తీవ్రత ఊహించని స్థాయిలో ఉండటంతో, తాళలేకపోయిన కోతుల మంద కార్యాలయ భవనం బయటి సజ్జలను ఆశ్రయించాయి. సాధారణంగా చెట్ల కొమ్మలపై గెంతుతూ కనిపించే కోతులు, ఇలా వరుసగా భవనం గోడలకు అతుక్కుపోయి విశ్రాంతి తీసుకోవడం చూసి అటుగా వెళ్లేవారు ఆశ్చర్యపోయారు. “మానవులే ఎండకు తట్టుకోలేక ఏసీలు, కూలర్ల కింద దాక్కుంటుంటే.. ఈ మూగజీవాలు కాస్త చల్లదనం కోసం పడుతున్న పాట్లు చూస్తుంటే జాలి వేస్తోందని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడ్డారు.

## గ్రామ అభివృధ్దే ప్రధాన లక్ష్యం

– సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ)







**కొల్చారం (ప్రజాజ్యోతి)** గ్రామ అభివృద్దే ప్రధానలక్ష్యమని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. బుధవారం అప్పాజీపల్లిలొ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనా 6 లక్షల ,50 వెలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజూరుకి సహకరించిన నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సీసీ రోడ్ లు గ్రామంలోని ప్రతి రోడ్ సీసీ రోడ్ గా మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గా జిల్లాలోనే ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, మానేపల్లి సావిత్రి,కదూరి సుశీల, సదాల నర్సింలు, రామాంజం, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణ,పీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ డాది కృష్ణ ,సదాల నర్సింలు బాగాయల యాదయ్య, మానేపల్లి అశోక్ రెడ్డి యాదగిరి,సదాల శ్రీకాంత్, రాజబోయిన వీను, చింతల శివ ,తదితరులు ఉన్నారు.

## రైతుల సందేహాలకు అధికారుల సమాధానాలు

– మల్కాపూర్‌లో భూసర్వే అవగాహన సదస్సు



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 25** తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో భూభారతి భూముల రీసర్వే నేపథ్యంలో గ్రామసభలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, జిల్లా సర్వేయర్ కిషన్ ఆధ్వర్యంలో జరిగింది. భూసర్వే ప్రక్రియ, భూముల కొలతలు, రికార్డుల సరిదిద్దడం వంటి అంశాలపై రైతులకు స్పష్టమైన వివరణ అందించారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, సరైన సూచనలు అందించారు. భూముల పరిరక్షణ, రికార్డుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని కుమారులకు పోలీసుల కౌన్సిలింగ్

**కొండపాక మార్చ్ 25 (ప్రజా జ్యోతి):–** సిద్దిపేట త్రీ టౌన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు తమ కుమారులు సరైన పోషణ చేయడం లేదని ఫిర్యాదు చేయగా, ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు స్పందించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కుమారులు, వారి భార్యలను స్టేషన్‌కు పిలిపించి తల్లిదండ్రుల పట్ల బాధ్యతలను గుర్తు చేస్తూ హెచ్చరించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం చట్టపరంగా శిక్షార్హమని తెలిపారు. దీనితో కుమారులు ఇకపై తల్లిదండ్రులను సక్రమంగా చూసుకుంటామని, ప్రతి నెల రూ.1500 చొప్పున అందజేస్తామని, అవసరమైనప్పుడు వైద్యసహాయం చేస్తామని హామీ ఇచ్చారు. పోలీసుల జోక్యంతో కుటుంబ వివాదం సఖ్యతగా పరిష్కారమైంది.

## భానుడి ‘ప్రతాపం’.. ముందస్తుగానే మండుతున్న వేసవి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ‘మార్చి’లోనే సూర్యుడు మంటలు పుట్టిస్తున్నాడు. వేసవి కాలం పూర్తిస్థాయిలో ప్రవేశించకముందే నర్సాపూర్ గడ్డపై భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. “ఇది కేవలం ఆరంభం మాత్రమే.. అసలైంది ముందుంది” అన్నట్లుగా గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోయాయి. ఉదయం పది గంటలకే భానుడు తన విశ్వరూపాన్ని చూపిస్తుండటంతో పట్టణవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నర్సాపూర్ అటవీ ప్రాంతం సమీపంలో ఉన్నప్పటికీ, ఈసారి వేడి తీవ్రత అసాధారణంగా ఉంది. మధ్యాహ్నం వేళల్లో ప్రధాన రహదారులు జనసంచారం లేక వెలవెలబోతున్నాయి. వడగాల్పుల ధాటికి ద్విచక్ర వాహన దారులు ముఖానికి రుమాలు కట్టుకోకుండా బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. మే నెలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు ఇప్పుడే నమోదవుతుండటంతో జనం ఆందోళన చెందుతున్నారు.

**శీతల పానీయాల వైపు పరుగులు**

ఎండ దెబ్బకు జనం చల్లని పానీయాల వైపు పరుగులు తీస్తున్నారు. పట్టణంలోని బస్టాండ్ పరిసరాల్లో కొబ్బరిబొండాలు, చెరుకు రసం, మజ్జిగ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, ఎండ తీవ్రత వల్ల కూలీలు, భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్న సమయాల్లో పనులు చేయలేక ఆర్థికంగా నష్టపోతున్నారు. రాబోయే ఏప్రిల్, మే నెలలు తలుచుకుంటేనే సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## 03 నెలల నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత

– జవాబుదారీతనం ఉండాలి – జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్









**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 25** బుధవారం కౌడిపల్లి మండలం లోని కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు నెలల రేషన్ పంపిణీలో పారదర్శకత జవాబుదారితనం అవసరమన్నారు. స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలనిహలబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ , డిఎం సివిల్ సప్లై జగదీష్ ఎంపీడీవో శ్రీనివాస్ ఎమ్మార్వో తాసిల్దార్ ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం, ఆరోగ్యం, విద్యపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

– 99 రోజుల ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

– మెస్ నాణ్యతపై కఠిన సూచనలు – ఉచిత వైద్య పరీక్షలతో విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ

– 216 మంది విద్యార్థినులకు హెల్త్ చెకప్







**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 25:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. పాఠశాలలో మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యత, ఆహార పదార్థాల ప్రమాణాలను స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులకు శుచిరుచికరమైన ఆహారం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యా బోధన, వసతులు మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పప్పులు, బియ్యం తదితర నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి మరింత మెరుగైన ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆర్‌బీఎస్‌కే హెల్త్ క్యాంప్ నిర్వహిస్తూ బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్స అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హెల్త్ క్యాంప్ ద్వారా చిన్నపాటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి ఉచిత వైద్య పరీక్షలు, మెరుగైన చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్ డి.సి. హెచ్‌ఎస్ శివదయాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం, ఐరన్, విటమిన్ లోపాలు, థైరాయిడ్, కంటి సమస్యలు, నెలసరి సమస్యలను గుర్తించి పూర్తి స్థాయి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 216 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ పివి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం



**ములుగు,మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** హంస హోమియోపతి మెడికల్ కాలేజ్ సహకారంతో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఎస్ శ్రీనిధి ఆధ్వర్యంలో వాలంటీర్లు అచ్చయాపల్లి గ్రామంలో హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అచ్చాయపల్లి గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో పాటు హంస హోమియోపతి మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని 136 ఇళ్లల్లో ఇంటింటి సర్వే నిర్వహించి బాలికల తల్లిదండ్రులకు హెచ్ పివి వ్యాక్సిన్ పై అవగాహన కల్పిస్తూ హెచ్ పి వి వైరస్ వల్ల కలిగే సమస్యలు,కారణాలు దాని ప్రభావాలు ముఖ్యంగా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ఎలా ఏర్పడుతుందో వివరించారు. సోకిన వ్యాధిని నివారించడానికి హెచ్ పి వి టీకా తీసుకోవడం ఎంత ముఖ్యమో గ్రామస్తులకు వివరించారు. ఆడపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయానికి హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హంస హోమియోపతి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంధన కొరత లేదు

– అపోహలకు లోనుకాకండి

– జిల్లా పౌర సరఫరాల అధికారి తనూజ





**సిద్ధిపేట, మార్చి 25 , (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లాలో పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని జిల్లా పౌర సరఫరాల అధికారి తనూజ తెలిపారు. ఆయిల్ రిఫైనరీల నుండి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిస్థాయిలో, సక్రమంగా కొనసాగుతోందన్నారు. జిల్లాలో ప్రజల రోజువారీ అవసరాలకు తగినంత ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కనిపించడం లేదా తాత్కాలికంగా నో స్టాక్ బోర్డులు ఉంచడం వదంతుల ప్రభావంతో ప్రజలు ఒక్కసారిగా అధికంగా ఇంధనం కొనుగోలు చేయడం వల్లేనని తెలిపారు. ఈ కారణంగా సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు వరకు విక్రయాలు పెరిగినట్లు తెలిపారు. పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాలు, క్యాన్లలో నిల్వ చేయడం పేసో నిబంధనలకు విరుద్ధమని, ఇది ప్రమాదకరమని హెచ్చరించారు. అక్రమ నిల్వలు లేదా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అడ్వాన్స్ పేమెంట్ విధానంలో మార్పుల కారణంగా స్థానిక డీలర్లకు తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడినప్పటికీ, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పెట్రోలియం సంస్థలు , పోలీస్ శాఖలతో కలిసి పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత





**కొండపాక మార్చి 25 (ప్రజా జ్యోతి):–** కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కన్నెమైనా ఉమా కి రూ.60,000 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. అవసర సమయంలో ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ ఆర్థిక సహాయం ఆమె కుటుంబానికి ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నెమైనా సంపత్ మాట్లాడుతూ, పేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఇలాంటి సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. ఇకపై కూడా అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కోల రవీందర్, చిన్న నర్సయ్య, కన్నెమైనా వెంకటేష్, మధుకర్, బాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం.. నలుగురికి గాయాలు

**కొండపాక మార్చి 25( ప్రజా జ్యోతి):–** కొండపాక “శ” రోడ్ సమీపంలో కారు––ఆటో ఢీకొన్న ఘటనలో నలుగురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు, నంగునూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు సాగర్ (38), స్వప్న (34) ప్రయాణిస్తున్న టాటా ఏస్ ఆటోను వెనుక నుంచి అదుపుతప్పి ఢీకొట్టింది. ఢీకొట్టడంతో ఆటో డివైడర్ దాటి రోడ్డు పక్కకు వెళ్లి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాగర్ తీవ్రంగా గాయపడగా, స్వప్నకు స్వల్ప గాయాలు అయ్యాయి.



కారులో ఉన్న రాకేష్ (30), మాధురి (28)లకు కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## నవాంద్గి గ్రామంలో సిసిరోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్రీకాంత్







**బషీరాబాద్ మార్చి 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామంలో బుధవారం రోజు ఎనర్జీ ఎస్ పథకం కింద రూపాయలు ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను దశలవర్గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో స్కూల్ కాంపౌండ్ వాల్ 14 లక్షలు, సిసి రోడ్ 5 లక్షలు కు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు మా గ్రామం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఇంకా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ యువకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు బాలింతలకు మధ్యాహ్న భోజనం





**బషీరాబాద్ మార్చి 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం పర్వత్ పల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం భాగంగా గర్భిణీలు బాలింతలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాండూర్ సిడిపిఓ కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కాంతారావు మాట్లాడుతూ గర్భిణీలు మరియు బాలింతలు పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం ఇంటింటికి వెళ్లి ఆరోగ్య స్థితి పరిశీలించి (హోం విజిట్) కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రవైజర్ జ్యోతి, ఉప సర్పంచ్ కురువ రేణుక అంగన్వాడి టీచర్ బాలమణి గ్రామ వార్డ్ మెంబర్స్ గ్రామానికి చెందిన బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**బోయిన్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి మండల పరిధిలోని 64 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం పంపిణీ చేశారు. పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.1,00,116 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందజేస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. గతంలో సహాయం ఆలస్యంగా అందేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్, రేపాల వెంకటేశ్వర్లు, నాగేందర్ యాదవ్, బల్వంత్ రెడ్డి, ఉత్తరయ్య, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30వ తేదీన అసెంబ్లీని ముట్టడిస్తాశీ




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 25 (ప్రజాజ్యోతి) :** ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పత్రికా మిత్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు అసెంబ్లీ ముట్టడికి తీర్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల హక్కులకై పోరాటం చేస్తున్నామని తెలుపడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలు తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటివరకు అమలు చేయడం లేదు కమిటీ వేస్తానని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తా ఉన్నా కూడా వేయడం లేదు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యమకారులు స్వచ్ఛందంగా అసెంబ్లీ ముట్టడి ఈనెల 30 వ తేదీన పిలుపునివ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యమకారులు పార్టీలకతీతంగా సంఘాలకతీతంగా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ ప్రతి ఒక్క ఉద్యమకారులు ఈ యొక్క కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంత యాదిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, జిల్లా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆడాల యాదయ్య, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు తండ ఉపేంద్ర యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు నౌసు ఇంద్ర,పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌లో పేలుడు - భారీ అగ్ని ప్రమాదం..

పేలుడుతో ఆకాశంలోకి దట్టమైన పొగతో భయాందోళనలో ప్రజలు






**పరిగి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం లక్ష్మీదేవిపల్లిలోని సుగుణ మెటల్స్ స్టీల్ ఫ్యాక్టరీలో బుధవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్లాంట్‌లోని బట్టీ (ఫర్నేస్) ఒక్కసారిగా పేలిపోవడంతో మంటలు ఎగసిపడి, దట్టమైన పొగ ఆకాశంలోకి వ్యాపించడంతో సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పలువురు కార్మికులు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే గాయాల సంఖ్యపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఘటన అనంతరం ఫ్యాక్టరీ యాజమాన్యం బయటివారిని లోపలికి అనుమతించకపోవడం అనుమానాలు పలు వ్యక్తమవుతున్నాయి. పేలుడు పై ప్రశ్నించగా, అది ప్లాంట్ పేలుడు కాదని, కేవలం లారీ టైర్ పేలిందని యాజమాన్యం వివరణ ఇవ్వడం విమర్శలకు దారితీసింది. వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాయపడిన కార్మికులను రహస్యంగా ఆసుపత్రులకు తరలించినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చెయవలసి వచ్చిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల ఈ స్టీల్ ప్లాంట్‌లో తరచుగా ప్రమాదాలు జరుగుతూ వుండడంతో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామ అభివృద్ధిలో వివక్ష విడాలి

- రాజకీయాలకు అతీతంగా అంటూనే గ్రామాల అభివృద్ధిపై చులకనతనం
- ఇందిరమ్మ ఇండ్ల చాటున దోపిడీ చేస్తున్నారు
- బిఆర్ఎస్ అన్నందుకే సర్పంచ్లకు నిధులు ఇవ్వడం లేదు
- గతంలో రాజకీయాలను చూడలేదు
- మీడియా సమావేశంలో శ్రీశైల్ రెడ్డి





**తాండూరు మార్చ్ 25 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయలకు అతీతంగా నిధులు కెటాస్తానన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రస్తుతం మాట మార్చాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి విమర్శించారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి నివాసములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో రాజకీయాలు పక్కన పెట్టి ఎలాంటి వివక్షత లేకుండా నిధులు కట్టేస్తానన్న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట ఏమైందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం కెటాయించిన నిధులలో 70 శాతం మేరకు కోత విధించారని విమర్శించారు. తాండూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా నిధులు కెటాయిస్థానన్న హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ కు మద్దతు తెలిపినందుకు ఆ గ్రామాల అభివృద్ధికి ఎందుకు అడ్డు వేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం గ్రామాలలో కొనసాగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇవ్వడంలో వివక్షత చూపుతున్నారని గుర్తు చేశారు. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రతి గ్రామానికి రూ 50 లక్షల నిధులు ఇచ్చారానేది చూడాలని సూచించారు. ప్రస్తుతం గ్రామ సర్పంచులు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వివక్షతకు గురై ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అంతే కాదు మేము ప్రశ్నిస్తే మాపైన కేసులు పెట్టి నోరు మూసే ధోరణిని చేయడం సరైంది కాదన్నారు. అభివృద్ధి కోసం ప్రశ్నిస్తే బిఆర్ ఎస్ నాయకులను జైలుకు పంపించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక పాలనకు రెండున్నర సంవత్సరాలు గాడిచాయన్నారు.

రానున్న రోజులలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రాజప్ప గౌడ్, వడ్డె రాములు, సర్పంచులు స్వరూప రెడ్డి, రామలింగారెడ్డి, మహిళ నాయకురాలు శకుంతల,బి ఆర్ ఎస్ నాయకులు ఉమాశంకర్ పటేల్, జి రాకేష్ గౌడ్, శ్రీనివాస్, గోపాల్,వీరారెడ్డి,ఎన్ రాజు, తదితరులు ఉన్నారు.

# వీధి వ్యాపారులకు అండగా నిలిచిన పరమేశ్వర్‌రెడ్డి

- ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకునేలా అవకాశం
- ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపిన నాయకుడు







**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి :** ఉప్పల్ ప్రాంతంలో వీధి వ్యాపారులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి అండగా నిలిచారు వీధి వ్యాపారులు రోడ్డున పడకుండా ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసి యథావిధిగా వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించారు ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డులో ఉన్న వరంగల్ బస్టాప్‌ను ఉప్పల్ నల్లచెరువు ప్రాంతానికి తరలించనున్నారు. దీంతో నల్ల చెరువు ప్రాంతంలో ఉన్న వీధి వ్యాపారులను అక్కడి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లాలని ఇటీవల ట్రాఫిక్ పోలీసులు ఆదేశించారు. వీధి వ్యాపారులు ఇదే విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఏళ్ల తరబడి ఇక్కడనే చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నట్టుగా వారు చెప్పడంతో పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ ఇన్‌స్పెక్టర్‌లు రామలింగ రెడ్డి నాగరాజు తో మాట్లాడారు. వారితో కలిసి నల్లచెరువు వద్ద వీధి వ్యాపారాలు చేసే స్థలాన్ని అధికారులతో కలిసి పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ట్రాఫిక్ అధికారుల సూచన మేరకు అదే ప్రాంతంలో ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకునేలా స్థలాన్ని చూపించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో విధి వ్యాపారులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ఘనంగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం







**బోయిన్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** తిరుమలగిరిలోని శ్రీ ప్రాణాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పుణ్య కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ గజ్జెల నాగేశ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టి.ఎన్. శ్రీను, రాజు, శ్రీ ప్రాణాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అలాగే తిరుమలగిరి రంగనాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తి శ్రద్ధలతో సేవలు అందించారు.ఈ పవిత్ర వేడుక భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగి, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# నాగుల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతంలోని సాయిబాబా దేవాలయంలో బుధవారం నవ నాగుల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.దేవాలయ పాలక మండలి సభ్యులు, ఆలయ పూజారుల ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రతిష్టించిన నవ నాగుల విగ్రహాలను దర్శించుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మోమిన్ పేట్‌లో ఘనంగా ప్రారంభమైన ‘ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్’

**మోమిన్ పేట్. మార్చి 25 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండల కేంద్రంలో మహిళా సాధికారతకు మరింత బలాన్నిచ్చే దిశగా ‘ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్’ను ఘనంగా ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డి.ఆర్.డి.ఏ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్‌తో కలిసి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, తక్కువ ధరల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఈ క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజమల్లయ్య, ఏపిడీ నర్సింలు, డిపిఎం కొమరయ్య, ఏపీఎం మధుకర్, ఏపీఓ శంకర్, క్యాంటీన్ నిర్వాహకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్థానికులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హబ్సిగూడ డివిజన్లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్‌లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అధికార లాంచనాలతో కవాడిపల్లి శ్రీశ్రీశ్రీ సీతా కోదండ రామచంద్రస్వామి కళ్యాణ వేడుక



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 25 (ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కవాడి పల్లి గ్రామపంచాయతీ లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ సీత కోదండ రామ చంద్రస్వామి కళ్యాణ వేడుకలు ఈనెల 27న శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కవాడి పల్లి గ్రామ సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి తెలిపారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక సీతా సమేత శ్రీ శ్రీ కోదండ రామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రప్రదమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 27న సాయంత్రం 6 గంటలకు కవాడి పల్లి గ్రామంలో కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి తెలిపారు.

# గంగారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్, మార్చి 25( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం గంగారం గ్రామంలో ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్వర్గీయ కరివేద సదాశివ



రెడ్డి సంస్మరణార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గంగారం గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని వైద్యుల సలహాలు పొందారు. హాస్పిటల్‌కు చెందిన వైద్యులు, సిబ్బంది సేవలందించారు.శిబిరంలో సుమారు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను మరింతగా నిర్వహించి ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

# జాబ్ మేళాను వినియోగించుకోవాలి

పెద్దపల్లి, మార్చి 25( ప్రజాజ్యోతి )
నిరుద్యోగ యువత జాబ్ మేళాల ద్వారా లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్‌లో నిర్వహిస్తున్న జాబ్ మేళాను కలెక్టర్ పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు.టాస్క్ సెంటర్ ద్వారా వివిధ నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందిస్తూ, ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టాస్క్ సెంటర్‌లో నమోదు అయిన అభ్యర్థులకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తూ, వివిధ కంపెనీలతో కలిసి అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. యువత ఈ అవకాశాలను వినియోగించుకుని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సెంటర్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వదంతులను నమ్మకండి... ఇంధన కొరత లేదు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం,మార్చి 25,ప్రజాజ్యోతి:
పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందనే వదంతులను నమ్మొద్దని కరీంనగర్ పోలీస్



కమిషనర్ గౌష్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్,డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.ఇంధన సరఫరా ఎప్పటిలాగే సజావుగా కొనసాగుతోందని,ఎక్కడా కొరత లేదని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు.కొరత భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయడం,ఇళ్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు.ప్రజలు ప్రశాంతంగా ఉండి, ప్రభుత్వం,పోలీస్ శాఖ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని కోరారు.తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# సందడి చేసిన హీరోయిన్ మెహరిన్ పిర్జాదా

కరీంనగర్, మార్చి 25:
బ్లాక్‌బస్టర్ చిత్రం F2లో "హనీ ఈజ్ ది బెస్ట్" అంటూ ప్రేక్షకులను అలరించిన హీరోయిన్ మెహరీన్ పిర్జాదా బుధవారం కరీంనగర్‌లో సందడి చేశారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన డాల్ఫిన్ హాస్పిటల్‌ను ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన మెహరీన్, నిర్వహణతో కలిసి పలు సేవలను ప్రారంభించారు. ఆధునిక వైద్య



సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, కార్పొరేటర్ డాక్టర్ అంజన్ కుమార్, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ బి. రమేష్, డాక్టర్ కె. సురేష్ కుమార్, డాక్టర్ కంది ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ ఏ. హృదయ రంజన్, డాక్టర్ హర్ష, డాక్టర్ దీప గంజి, బి. రేణుక, కంది నమ్రత, మేనేజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (ప్రజాజ్యోతి )
కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి ముందు శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని, ప్రేమ, ఆప్యాయతలకు గొప్ప నిర్వచనమని పేర్కొన్నారు. శ్రీరాముని ఆరాధనతో జీవితంలో సద్గుణాలు పెంపొందుతాయని, రామాయణాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఉత్తమ జీవన మార్గం తెలుసుకోవచ్చని అన్నారు. శ్రీరామనవమి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకలు



విదేశాల్లో కూడా విశేషంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు.
వేడుకల సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా "శ్రీరామ చరిత్ర"పై లవకుశుల వేషధారణలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. రామాయణంలోని ప్రధాన ఘట్టాలను ప్రదర్శిస్తూ విద్యార్థులు "జై శ్రీరామ్" నినాదాలతో పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లైన్‌మన్‌ను పరామర్శించిన మేయర్

కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (ప్రజాజ్యోతి )
విధుల నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన లైన్‌మన్ శివను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పరామర్శించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ విభాగంలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న శివ, అలుగునూరు ప్రాంతంలో స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. సమాచారం అందుకున్న మేయర్ వెంటనే స్పందించి, ఇంజినీరింగ్ అధికారులకు అతన్ని తక్షణం ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. దీంతో అధికారులు, సిబ్బంది శివను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తరువాత మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకుని, శివ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ప్రస్తుతం శివ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎలక్ట్రికల్ విభాగ సిబ్బంది విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు మరమ్మతులు



చేసే సమయంలో సంబంధిత పోల్స్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేసి పనులు చేపట్టాలని చెప్పారు.అలాగే అధికారులు కూడా పనుల సమయంలో స్థానికంగా ఉండి పర్యవేక్షణ చేయాలని, సిబ్బంది భద్రతకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ సూచించారు.

# మున్సిపల్ కార్మికుల భద్రతపై నిర్లక్ష్యం

కరీంనగర్ టౌన్,మార్చి 25 (ప్రజాజ్యోతి )
విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన మున్సిపల్ లైన్‌మన్ శివకృష్ణను



కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ పరామర్శించారు.బొమ్మకల్ ప్రాంతానికి చెందిన శివకృష్ణ అలుగునూరులో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న సర్దార్ రవీందర్ సింగ్, మేయర్ కొలగాని శ్రీనివాస్‌తో కలిసి సురక్ష ఆసుపత్రికి చేరుకుని బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శివకృష్ణకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి సరైన భద్రతా పరికరాలు, రక్షణ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది లైన్‌మన్‌లు ఇన్సూరెన్స్ సదుపాయం లేకుండా పనిచేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికులందరికీ తక్షణమే నాణ్యమైన భద్రతా పరికరాలు అందించాలని, ప్రతి కార్మికుడికి సమగ్ర ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గాయపడిన శివకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

# గంభీరావుపేటలో గ్రామ సమైక్య మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

గంభీరావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలోని ఒకటో వార్డులో గ్రామ సమైక్య సంఘం భవన నిర్మాణానికిగ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ కామిరిశెట్టి విజయ తోపాటు పాలకవర్గ సభ్యులు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొని బుధవారం రోజున గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ, భవనానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ సమైక్య సంఘాలను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చి సంఘ భవనాలలో కూర్చొని మాట్లాడుకునే విధంగా త్వరలోనే పూర్తి చేపిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు భాగ్య. వివో ఏ లు సంతోష, పద్మ, సంధ్య, వార్డు సభ్యులు ఈరవేణినరేష్, గ్యార దేవరాజు, అక్క



పల్లి లతా, ఏపిఎం జయసుధ, అక్కపల్లి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటిలింగం, లక్కిరెడ్డి లతా రెడ్డి, లతోపాటు పలువురు అధికారులు గ్రామ సమైక్య మహిళలు. పాల్గొన్నారు.

# అవును.. కోట్లు సంపాదించింది నిజమే

## ఓ మాజీ సర్పంచ్ ఒప్పుకోలు "ప్రజాజ్యోతి" వార్తకు స్పందన

చొప్పదండి, మార్చి 25 (ప్రజా జ్యోతి):
సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని కోట్లు సంపాదించాడని ఇటీవల "ప్రజాజ్యోతి" దినపత్రికలో వచ్చిన వార్త వాస్తవమేనని, చొప్పదండి మండలానికి చెందిన ఒక మాజీ సర్పంచ్ అంగీకరించాడు. హైదరాబాదులో కోట్లాది రూపాయల విలువచేసే బిల్డింగ్, ప్లాట్లు కొన్నానని అయితే ఎవరేం చేస్తారని ప్రశ్నించాడు. ప్రశ్నించిన వారిని బెదిరించడానికి తన వెనకాల పొలిటికల్ మాఫియా ఉందని, వ్యవస్థలను మేనేజ్ చేసే తెలివి ఉందని అన్నాడు. ఎన్నికల సమయం వచ్చినప్పుడు డబ్బు ఇచ్చి, మందు తాగించి ఓట్లు కొల్లగొట్టే నేర్పరితనం తనకు ఉందని, తనకు ఎటువంటి డోకా లేదని ధీమా వ్యక్తం చేశాడు. తన అవినీతి, అక్రమాలపై విచారణ జరగకుండా ఆనాడే ఆధారాలు చక్కదిద్దుకున్నానని పేర్కొన్నాడు. ఇందుకు తనకు తమ పార్టీ నాయకులు, అవినీతి అధికారులు సహకరించారని చెప్పాడు. భవిష్యత్తులో కూడా తాను చేసిన అవినీతి, అక్రమాలపై ఎవరు ఏం చేయలేరని, డబ్బుతో ఏదైనా సాధించవచ్చునని ఓట్లు కొనుగోలు చేయవచ్చునని, పొలిటికల్ మాఫియాను పోషించవచ్చునని తెలిపాడు. తనను ఎవరు ప్రశ్నించినా ప్రశ్నించిన వారి వ్యక్తిత్వ హననం చేసి అణచివేస్తానని చెప్పాడు. వ్యక్తిత్వాన్ని ఎలా కించపరచాలో, అవసరమైతే ప్రశ్నించే వారి కుటుంబ సభ్యుల వ్యక్తిత్వ హననం చేసే టాలెంట్ కూడా తనకు ఉందని అన్నాడు. తాను ఏం చేసినా ప్రజలు నీరాజనాలు పలుకుతారని, డబ్బు లేని వాన్ని ఎవరు పట్టించుకోరని, డబ్బు లేని వాడు ఏమీ చేయలేడని, కిక్కురు మనకుండా ఊరుకోవాలని సూచించాడు. అక్రమ కబ్జాలు చేస్తే తప్పేంటి అని, దమ్ము ఉన్న వాడే అక్రమ కబ్జా చేస్తాడని వక్కానించాడు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్...

## రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత

వీణవంక, మార్చి 25 (ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోరె చంద్రయ్య ఈ నెల 24న మంగళవారం మధ్యాహ్నం మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి వెంటనే మృతుడి నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.
అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కష్ట సమయంలో అండగా నిలుస్తూ రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి సమయంలో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.
మాజీ సర్పంచ్ తో పాటు వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు



నిమ్మల సమ్మయ్య, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పలపల్లి గ్రామంలో బీసీ సాధికారిక సంఘం గ్రామ శాఖ ఏర్పాటు – 42% రిజర్వేషన్ సాధనకు సంకల్పం

ముస్తాబాద్, మార్చి 25 ( ప్రజా జ్యోతి ):
బీసీ సాధికారిక సంఘం బలోపేతంలో భాగంగా బుధవారం రోజున ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో బీసీ సాధికారిక గ్రామ శాఖను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బీసీ సాధికారిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య ఆధ్వర్యంలో, చిప్పలపల్లి సర్పంచ్ మా శెట్టి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. గ్రామంలోని అన్ని బీసీ కులాల పెద్దమనుషులు హాజరై ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ పదవులను ఈ విధంగా ఎంపిక చేశారు: అధ్యక్షుడిగా వీరవేని అమర్, ఉపాధ్యక్షులుగా మద్దికుంట రవి, మేకల ఎల్లం, కార్యదర్శిగా



గాడిచెర్ల కిషన్, ప్రచార కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా కొడిమ్యాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల దేవేందర్, కోశాధికారిగా జెల్ల బాలనర్సు, ఇన్‌చార్జిగా సుద్దాల ప్రవీణ్‌ను నియమించారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా అన్ని బీసీ కులాల పెద్దలను చేర్చుకున్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోకపోతే, బీసీలంతా ఏకమై ప్రభుత్వంపై ఉద్యమం చేపట్టి, దండయాత్ర చేస్తామని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేదాకా అన్ని వర్గాలు కలిసికట్టుగా పోరాడతామని సంకల్పం వ్యక్తం చేశారు.

# పెన్షనర్స్ వ్యాలిడేషన్ చట్టానికి వ్యతిరేకంగా నిరసన

జమ్మికుంట, మార్చి25 ( ప్రజాజ్యోతి ):
కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పెన్షనర్స్ వ్యాలిడేషన్ చట్టానికి వ్యతిరేకంగా జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ఎదుట



పెన్షనర్లు నల్ల బాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ చట్టం వల్ల లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు... మండల తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసినట్లు ప్రధాన కార్యదర్శి విఠల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సంఘ బాధ్యులు, గౌరవ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షంతో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ...

కొనరావుపేట,మార్చి. 25(ప్రజాజ్యోతి)
కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షంతో వడ్లు రాలి సుమారు 50% వరకు నష్టం వాటిల్లిందనీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్, ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల



రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రతి ఎకరానికి రూ.20 వేల నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజనకు తమ వంతు 49% వాటా చెల్లించకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీమా చెల్లిస్తే సుమారు రూ.1500 కోట్లు ఖర్చవుతాయని భావించి, అప్పుడప్పుడు జరిగే పంట నష్టాలకు తక్కువ మొత్తంలో పరిహారం ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకోవాలనే తప్పుడు ఆలోచనతో వ్యవహరిస్తోందని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బర్కం రమేష్, పరశురాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం.

వేములవాడ,మార్చ్,25:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన



విక్కుర్తి లక్ష్మీనారాయణకు "ఉత్తమ ఉపాధ్యాయ ఉగాది పురస్కారం" లభించింది. తెలంగాణ సాహితి కళా సేవా సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో అందించిన ఈ పురస్కారాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, యువకులు మంగళవారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన విద్యా సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్,వికుర్తి సాయి బాబు,అన్నాడీ జనార్ధన్ రెడ్డి, గుడిసె పురుషోత్తం, దాసు,గుడిసె తిరుపతి, వాసు, అనిల్ రెడ్డి, అన్నడి సతీష్ రెడ్డి, రెడ్డి విజయ్ రెడ్డి,గుడిసె నరేష్, మిట్టపల్లి రాజిరెడ్డి,చందనం నరేష్,తదితరులు పాల్గొన్నారు

# ఆలయ పునః ప్రతిష్టలో పాల్గొన్న మట్టా



**సత్తుపల్లి మార్చి25(ప్రజా జ్యోతి)** పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం పునః ప్రతిష్టలో, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాధరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ధ్వజస్తంభ ప్రతిష్ట, ఆలయ పునః ప్రతిష్ట ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండి, ఆరోగ్యం,అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 28లోక్ అదాలత్తో కేసుల పరిష్కారం: సీఐ

– గొడవలతో కక్షలు పెరుగుతాయి – రాజీ మార్గము రాజా మార్గం



**రఘునాధపాలెం ప్రజాజ్యోతి** రాజీ చేసుకునే కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సిఐ ఉస్మాన్ షరీఫ్, సందర్భంగా మాట్లాడుతూ, మార్చి 28తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగనున్నది. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలియజేయడమైనది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

# డోర్ టు డోర్ కాంపైనింగ్




**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం 2026- 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల పెంపు ప్రక్రియలో భాగంగా ప్రిన్సిపాల్ డా.ఎం. రవీంద్రారెడ్డి సూచనలు అనుసరించి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను వివరిస్తూ క్యాంపైనింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర,మైనారిటీ గురుకులం బాలుర జూనియర్ కళాశాలను కూడా సందర్శించటం జరిగింది .వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ నాయకత్వంలో అధ్యాపకలు డా. ఎస్. ఇందిర డా. వి. నాగరాజు, డా. కె. రామకృష్ణ, పి. శ్రీనివాస్, పి. లక్ష్మీనారాయణ, షేక్.ఇమ్రాన్, కె. వెంకటేష్, పి. మాధురి, ఎం. హారిక, ఎస్. జ్యోతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిరాణా షాపు ప్రారంభోత్సవం

# చేసిన ఎఎంసి చైర్మన్ అంబటి



**చింతకాని మర్చి 25ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జగన్నాధపురం బస్టాండ్ వద్ద ఇందిరా డైరీ ఎదురుగా యరమాల ప్రసాద్- సుజాత దంపతులు నూతనంగా కిరాణా షాపును ఏర్పాటు చేశారు ఈ షాపును ఎఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు. వైస్ చైర్మన్ తిరుపతిరావుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.. ఏఎంసి వైస్ చైర్మన్ పర్చగాని తిరుపతిరావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున, నర్సంశెట్టి శ్రీనివాస రావు,ఎస్కే కాసిం, మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య,జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న -రమేష్, మొదటి వార్డు సభ్యులు తోటకూరి హరీష్, కాంగ్రెస్ నాయకులు తోటకూరి సైదేశ్వర రావు, నరసింహారావు, తన్నీరు పుల్లారావు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, మైనార్టీ అధ్యక్షులు ఎస్ కే సైదా, యరమాల రామనాథం, గమ్మిడి ప్రసాద్ , కోలేటి నరసింహారావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో

# తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం






**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 25,ప్రజా జ్యోతి:** ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ఎస్పీఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం స్థానిక కేటీపీఎస్ ఏడవ దశ కర్మాగారం ప్రాంగణంలోని ఎస్పీఎఫ్ కమాండెంట్ కార్యాలయం నందు నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఎస్పీఎఫ్ కమాండెంట్ వి కోటేశ్వరరావు, కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్లు ప్రభాకర్ రావు, జై సూర్యనారాయణ రావులు కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఎస్పీఎఫ్ సిబ్బందితోపాటు జెన్కో సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెట్ ఎస్ చంద్రశేఖర్ , సీఐ డీ కిరణ్ ,కేటీపీఎస్, ఎస్పీఎఫ్ ,ఉద్యోగులు పాల్గొన్నారు

# రైతులను దళారుల దోపిడీకి బలి చేయవద్దు

– సిపిఎం నాయకులు దివ్వెల వీరయ్య మడుపల్లి గోపాలరావు



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** దళారుల దోపిడీకి రైతులను బలి చేయకుండా రైతులు పండించిన ధాన్యశీ మొక్కజొన్న పంటను మార్క్ పెడ్ ద్వారా కొనుగోలు చేయాలని వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లిసిపిఎం పార్టీ మధిర నియోజవర్గ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎరుపాలెం తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి,తహసిల్దార్ మన్నె ఉషశారద, వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణఎకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని ప్రశ్నించారు.ఎటువంటి షరతులు లేకుండా రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న ఎకరానికి 27 క్వింటాలు మాత్రమే కొంటామనే నిబంధనను ఉపసంహరించుకోవాలని మొక్కజొన్న వరి ధాన్యాన్ని రైతుల వద్ద పంట మొత్తం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు గోనె సంచులు,పట్టాలు ట్రాన్స్ ఫోర్టు సమస్యలు రాకుండా కృషి చేయాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని తిరిగి పునరావృతం కాకుండా చూడాలని నెలల తరబడి రాత్రి పగలు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాచే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు.కాటాలను వెంటనే వేసి లారీల సమస్య తలెత్తకుండా కుంటి షాక్ లు చూపెట్టకుండా ముందుగానే లారీలను ఏర్పాటు చేసి లారీల ద్వారా ట్రాన్స్ ఫోర్ట్ చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అమౌంట్ తో సహా వారం రోజులలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసాల జార్జి టెన్షన్, కన్నెబోయిన శ్రీనివాసరావు,నల్లమోతు హనుమంతరావు, షేక్ లాల, దూదిగం బసవయ్య,లగడపాటి అప్పారావు, మందడపు ప్రభాకర్, కూడెల్లి నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకటనారాయణ, గౌరాజు రాములు, నక్క పుల్లారావు, శీల వెంకటేశ్వరరావు,పొట్టెటి వెంకట నారాయణ, తల్లపురెడ్డి సితరెడ్డి, కోల రాములు, వెంకట నారాయణ, బోజడ్ల శ్రీను రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామవరంలో డ్రైనేజీ సమస్యలు తీవ్రం





**కొత్తగూడెం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** రామవరం ప్రాంతంలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి హామీలతో అధికారులు, ప్రజాప్రతినిధులు కాలం గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల వివరాల ప్రకారం జాతీయ రహదారి పక్కన సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలం రాగానే రహదారి నదిని తలపించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పైప్రాంతాల నుంచి వచ్చే వరదనీరు కాలువల్లో పేరుకుపోయిన చెత్త కారణంగా నీటి ప్రవాహం అడ్డంకి చెందుతోందని వారు ఆరోపించారు. దీనివల్ల మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోందని ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్థిరమైన చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా సమస్యను పట్టించుకోవడం లేదని తమ సమస్యలను చిన్నచూపు చూస్తున్నారనే భావన కలుగుతోందని తెలిపారు. కాలువల శుభ్రత పనుల్లోనూ అవ్యవస్థలు ఉన్నాయని బాధితులు తెలిపారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా జేసీబీలతో అకస్మాత్తుగా పనులు చేపట్టడం వల్ల కాలువలపై ఉన్న స్లాబులు దెబ్బతిని దుకాణదారులకు నష్టం కలుగుతోందని ఆరోపించారు. కనీసం ఒకరోజు ముందుగా సమాచారం ఇస్తే సహకరించగలమని వారు సూచించారు. ఇక రామవరం పరిధిలోని ఆరు డివిజన్లలో సరైన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం రహదారులు గుంతలతో నిండిపోవడం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని పేర్కొన్నారు. పారిశుద్ధ కార్మికుల కొరత శుభ్రతలో నిర్లక్ష్యం సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి ఇరుపక్కల నిలిచిపోయిన డ్రైనేజీ పనులను తక్షణమే పూర్తి చేసి అవసరమైన చోట కొత్త డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి దెబ్బతినకుండా ప్రజలకు ఆటంకం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించకపోతే ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని రామవరం పరిరక్షణ కమిటీ ఒక ప్రకటన ద్వారా హెచ్చరించింది.

## ఉపాధ్యాయ సమస్యల

# పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ప్రాతినిధ్యం



**భద్రాచలం, మార్చి 25, ప్రజా జ్యోతి:** టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి తోటమల్ల రమకు పలు ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిధ్యం చేయబడింది. వేసవికాలంలో నిర్వహించిన ఐదు రోజుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు మూడు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, రెండవ దశ పంచాయతీ ఎన్నికల సమయంలో సెలవు దినాల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెండు పరిహార సెలవులు ఇవ్వాలని కోరారు. అలాగే 2026 జనగణన విధులకు ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రాతిపదికన నియమించాలని, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులను ఆ విధుల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తోటమల్ల రమ మాట్లాడుతూ సంఘం తరఫున ఉంచిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు కే పుష్పలత, కరుణ కుమార్, కోశాధికారి ఎస్ ఆశాలత, మండల కార్యదర్శి బి బాలాజీ, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కే సైదులు, మండల సాంస్కృతిక కమిటీ కన్వీనర్ పి భారతి, సంఘ సీనియర్ సభ్యులు జీ వెంకటేశ్వర్లు, నాగ సువర్చల, బసవరత్నం, రమాదేవి, రజిని, విజయలక్ష్మి, మమత, సరిత, రోజారాణి, అమీనాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ఎదుట గుత్తేదారుని గోస

– ఏండ్లు గడిచిన రాని బిల్లులు – నాకు మరణమే శరణం అంటున్నా గుత్తేదారుడు



**అశ్వాపురం, మార్చి 25, ప్రజా జ్యోతి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పరిధి లో ని మొండికుంట గ్రామం కి చెందిన జాలే శ్రీనివాసరెడ్డి గత 6 నుంచి 7 సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ కాంట్రాక్టు పనులు మను పోతులగూడెం,గొల్లగూడెం,ఎలకగూడెం ఏరియా లో పనులు పూర్తి చేశాను. గత కొన్ని సంవత్సరాలుగా బిల్లులు అయితఏమో అని ఎదురు చూసి కండ్లు కాయలు కట్టాయి. ఓపిక నశించి గ్రామపంచాయతీ సర్పంచ్ ని అడిగితే, పంచాయతీ సెక్రటరీ పేరు చెప్పడం, పంచాయత్ సెక్రటరీని అడిగితే ఎంపీడీవో కార్యాలయంలో కలవమని చెప్పడం ఇలా అధికారుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరిగి చెప్పులు అరిగాయి తప్ప ఫలితం మాత్రం శూన్యం. డబ్బులు లేక నా కొడుకు చదువు కు ఫీజులు కట్టలేక నా కొడుకు చదువు నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. నా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. అయ్యా అధికారులకు పాత్రికేయులకు పోలీసులు వారికి తెలియజేసేది ఏమిటంటే నా బిల్లులకు "ఎంబి" అయిపోయినది అయినా డబ్బులు నాకు ఇవ్వకపోవడంలో మర్మం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. అందుకే నా కుటుంబ సభ్యులతో ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్నాను. ఇక్కడ గనక నాకు న్యాయం జరగకపోతే కుటుంబ సభ్యులతో సహా నడిరోడ్డుపై ఆత్మహత్య చేసుకుంటానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# ప్రారంభమైన పొగాకు కొనుగోళ్లు

– గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతాంగం



**అశ్వారావుపేట, మార్చి 25,ప్రజాజ్యోతి :** ఎన్ఎల్ఎస్ ప్రాంతంలోని పొగాకు కొనుగోళ్ళ వేలానికి బుధవారం జంగారెడ్డిగూడెం 32 ప్లాట్ ఫామ్ లో బోర్డు అధికారులు ఏర్పాట్లు చేశారు. గత సంవత్సరం ప్రారంభ గరిష్ట ధర రూ.290 ఉండగా ఈ సంవత్సరం గరిష్ట ప్రారంభధర రూ.25 తక్కువగా రూ.265 నుంచి ప్రారంభమైంది. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించేలా బోర్డు అధికారులతో పాటు కొనుగోలుదారులు చొరవ చూపాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ఐటీసీ, జిపిఐ, పిఎస్-ఎస్, డెక్కన్ కంపెనీలు ఈ పొగాకు కొనుగోళ్లలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ ఆర్.ఎం సురేంద్ర, ఏఎస్ మార్గరేట్ గ్రేస్, రైతు సంఘం అధ్యక్షులు సత్రం వెంకటరావు, కార్యదర్శి వి వి ఎస్ ప్రకాష్ రావు రైతు సంఘం నాయకులు అశ్వారావుపేట ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, కుకులకుంట కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ వీరవెల్లి నాగేశ్వరరావు పార్థివ దేహానికి

# నివాళులర్పించిన కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు ఆర్.సి మార్చి 25 ప్రజా జ్యోతి** అనారోగ్య కారణంతో బాధపడుతూ గత రాత్రి మృతి చెందిన కూసుమంచి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు పార్థివ దేహానికి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగేశ్వరరావు మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వీరవెల్లి నాగేశ్వరరావు పార్థివదేహానికి

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ, సండ్ర



**పాలేరు ఆర్.సి మార్చి 25 ప్రజాజ్యోతి** పాలేరు నియోజకవర్గ కూసుమంచి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కీర్తిశేషులు వీరవెల్లి నాగేశ్వరరావు పార్థివ దేహానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ,సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారితో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకుంటు భావద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. రెగ్యులర్ గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదాదారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోరాటానికి సిద్ధం కావాలి

**డీలిమిటేషన్‌పై దక్షిణాది పోరాడాలి**

**జనాభా ఆధారంగా సీట్ల పెంపు ఎలా!?**

**దక్షిణ భారతంపై కేంద్రం పెద్ద కుట్ర**

**అన్ని రాజకీయ పక్షాలతో చర్చించాలి**

**సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి): దేశంలో జనాభా సంఖ్య ఆధారంగా ఎంపీ సీట్లను 50 శాతం పెంచడం వెనుక కుట్ర దాగి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అదే జరిగితే దక్షిణ భారతంతో సంబంధం లేకుండా ఉత్తర భారతంలోని నాలుగు రాష్ట్రాల సీట్లతో కేంద్రంలో అధికారంలోకి రావొచ్చని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పక్షాలతో చర్చించి కేంద్రం ముందుకు వెళ్లాలన్నారు. దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్‌పై పోరాటానికి సిద్ధం కావాలని రేవంత్ పిలుపునిచ్చారు.ఢిల్లీ పర్యటనలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన, 50 శాతం ఎంపీ సీట్ల పెంపు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపీ అభిషేక్ సింఘ్వీ ఇంట్లో విందుకు హాజరైన సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 50 శాతం సీట్ల పెంపు విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 50 శాతం సీట్ల పెంపు ఏ లెక్క ప్రకారం జరుగుతుంది? ఈ పద్ధతిలో సీట్ల పెంపు అనేది దక్షిణాది రాష్ట్రాలపై ఫైనల్ బుల్లెట్ అని వ్యాఖ్యానించారు. ఇలా జరిగితే తమిళనాడు, పుదుచ్చేరిలో ఇప్పుడున్న 40 సీట్లు 60 ఐతే యూపీలో 80 సీట్లు 120 అవుతాయన్నారు. ఈ విధంగా మధ్యప్రదేశ్, యూపీ, రాజస్థాన్, బిహార్ ఈ నాలుగు రాష్ట్రాల సీట్లతో కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని సీఎం స్పష్టం చేశారు.కేంద్రం ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న పద్ధతిలో ఉత్తరాదిన సీట్లు పెరిగి, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిందని ఉత్తరాదిన సీట్ల పెంపుతో మరింత నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇది రాజకీయ పార్టీలకు సంబంధించిన సమస్య కాదని దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పక్షాలతో చర్చించిన తర్వాతే సీట్ల పెంపుపై కేంద్రం ముందుకెళ్లాలని రేవంత్‌రెడ్డి సూచించారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని సీఎం స్పష్టం చేశారు.రాష్ట్రాలవారీగా అసెంబ్లీ, లోక్‌సభ సీట్ల పెంపుపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కొన్నాళ్ల క్రితం పార్టీ అంతర్గత కమిటీ సమావేశంలో నేతలతో తాజాగా ఎన్డీయే భాగస్వాములతో కేంద్రం ఆలోచనలను పంచుకున్నారు. ఇప్పటివరకు పార్లమెంటులో, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల వర్తింపుపై పార్లమెంటులో బిల్లు కూడా పెట్టి ఆమోదింపజేశాం. ఈ మేరకు రిజర్వేషన్ల పెంపును అమలు చేయాల్సిందే. మహిళలకు చట్టసభల్లో సీట్లు పెంచకుండా వచ్చే పార్లమెంటు ఎన్నికలకు వెళ్లలేం, లోకసభలో, అసెంబ్లీల్లో సీట్లు పెంచబోతున్నాం అని అమిత్ షా స్పష్టం చేసినట్లు పేర్కొంది. 2011లో ఏ రాష్ట్రంలో ఎంత జనాభా ఉందో దాన్ని పరిగణనలోకి తీసుకుని అక్కడ ప్రస్తుతమున్న సీట్లను 50 శాతం పెంచుతాం అని అమిత్‌షా తెలిపారు. అయితే ఇదే ప్రాతిపదికన కేంద్రం పార్లమెంటులో బిల్లు పెడితే తెలంగాణలో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 17 నుంచి 26కు అలాగే అసెంబ్లీ సీట్ల సంఖ్య 119 నుంచి 179కి పెరిగే అవకాశం ఉంది. ఇక తెలంగాణకు వస్తే రాష్ట్రం పరిధిలో జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు కావడంతో ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ప్రాంతంలో లోక్‌సభ, అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉంది.

# రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్సలు

## ఇద్దరు మహిళలకు పునర్జన్మ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ పుల్లయ్య భార్య



బండి పుష్పలత గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నారు.చాలా హాస్పిటల్లో చూపించుకున్నా ఉపశమనం లభించకపోవడంతో,రాజకుమారి హాస్పిటల్‌ను ఆశ్రయించారు. డాక్టర్ స్వర్ణ కుమారి సకాలంలో స్పందించి, కొన్ని అధునాతన స్కానింగ్‌లు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమె గర్భసంచిలో, పొట్ట భాగంలో పెద్ద పరిమాణంలో గడ్డలు ఉన్నట్లు నిర్ధారణ అయింది.సమయం వృధా చేయకుండా, డాక్టర్ స్వర్ణకుమారి బృందం అత్యంత జాగ్రత్తతో ఆపరేషన్ నిర్వహించి, ఆ గడ్డలను విజయవంతంగా తొలగించారు.ఆశ్చర్యకరంగా, వారం తిరగకముందే మరో పేషెంట్ ఎడ్ల జీవిత లేట్ మహేష్ మహబూబాద్ జిల్లా బయ్యారం గ్రామం చెందిన రోగి ఇవే లక్షణాలతో (తీవ్ర కడుపునొప్పి) ఆసుపత్రికి రాగా,ఆమెకు కూడా పరీక్షలు నిర్వహించి గర్భసంచిలోని గడ్డలను తొలగించారు.తొలగించిన గడ్డలను తదుపరి విశ్లేషణ కోసం పాథాలజీ ల్యాబ్‌కు పంపిన డాక్టర్ స్వర్ణకుమారి ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, మహిళల్లో వచ్చే గర్భసంచి గడ్డల (Uterine Fibroids) పట్ల అవగాహన కల్పించారు: గడ్డల స్వభావం: ఇవి గర్భసంచి పొరల నుండి తయారవుతాయి. గైనకాలజీ సమస్యల్లో ఇవి దాదాపు 10 శాతం వరకు కనిపిస్తాయి.ఎవరికి వస్తాయి సాధారణంగా 35 ఏళ్లు దాటిన మహిళల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నిసార్లు 30 ఏళ్ల లోపు రోగికి, మెనోపాజ్ (నెలసరి ఆగిపోయిన) దశలో ఉన్న వారికి



కూడా వచ్చే అవకాశం ఉంది.కారణాలు: స్త్రీలలో ఉండే హార్మోన్ల (ఎస్ట్రోజన్ )హెచ్చుతగ్గుల వల్ల ఇవి ఏర్పడతాయి. ఇవి పెద్ద సైజుకు చేరడానికి కొన్ని సంవత్సరాల సమయం పడుతుంది.లక్షణాలు: ప్రారంభంలో ఎలాంటి లక్షణాలు ఉండవు. కానీ గడ్డ సైజు పెరిగేకొద్దీ కడుపునొప్పి, అధిక రక్తస్రావం (లేదా నెలసరి ఆగిపోవడం), పొట్ట ఉబ్బరం,నడుము నొప్పి, తీవ్రమైన నీరసం, మూత్ర విసర్జనలో ఇబ్బందులు,మలబద్ధకం, కాళ్ల వాపులు వంటి సమస్యలు తలెత్తుతాయి.చికిత్స: ఇవి మూడు రకాలుగా ఉంటాయి. గర్భసంచి మధ్య పొర నుండి వచ్చే గడ్డలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వయసును బట్టి, సమస్య తీవ్రతను బట్టి చికిత్స అందిస్తాం. చిన్న వయసులోనే వీటిని గుర్తిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. ప్రాణాలు కాపాడిన రోగి, బంధువులు మాట్లాడుతూ తమ ప్రాణాలను కాపాడిన డాక్టర్ రాజకుమారిపై బాధితుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. "మాకు పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్ కొమ్మిన స్వర్ణకుమారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆమె



సేవలు ప్రజలకు మరిన్ని అందాలని" ఆకాంక్షించారు.మహిళలు కడుపునొప్పి లేదా నెలసరి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించి స్కానింగ్ చేయించుకోవడం ఉత్తమని డాక్టర్ కొమ్మిన స్వర్ణ కుమారి అన్నారు.

## స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

మొదటిపేజీ తరువాయి..

పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝా తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్ధవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

## దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్ళెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి.


మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశిరచిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్ నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.ᐟ శ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురుకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. బ్రెంట్ క్రూడాయిల్ ధర భారీగా పెరిగింది. దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రష్యా నుంచి భారీగా ముడి చమురును కొనుగోలు చేస్తోంది. తాజాగా రష్యా నుంచి 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్టు 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లోని బ్రెంట్ క్రూడాయిల్ ధర కంటే, బ్యారెల్‌కు 5–15 డాలర్లు అధికంగా చెల్లించి మరీ భారత రిఫైనరీలు ఈ కొనుగోళ్లు జరిపినట్టు సమాచారం. ఫిబ్రవరిలో రష్యా నుంచి కొనుగోలు చేసిన ముడి చమురుతో పోల్చుకుంటే ఈ కొనుగోళ్లు దాదాపు రెట్టింపు కావడం గమనార్హం. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసి ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో.. రష్యా క్రూడాయిల్‌పై అమెరికా ఆంక్షలు సడలించింది. దీంతోనే భారత్ రి÷నైరీలు ఇంత భారీ స్థాయిలో కొనుగోళ్లు జరిపాయి. హోర్ముజ్ జలసంధి దగ్గర నౌకల ప్రయాణానికి అంతరాయం కొనసాగినంత కాలం రష్యా ముడి చమురుపై ఆంక్షల సడలింపును అమెరికా పొడిగించే అవకాశం కనిపిస్తోందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న ఇరాన్ చమురుపై కూడా అమెరికా ఆంక్షలు ఎత్తేసింది. ఆ చమురును కూడా భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్టు వార్తలు వచ్చాయి.



# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఒ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ



భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఒ, ఎక్షఅఒ, ఃఖఅఒ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ÷ాక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967